
సాక్షి 24|7

విశాఖ సిటీ

ఆదివారం 27-8-2017



• లడ్డూ లంబోదరుడు

ఉండ్రాళ్ల గణపయ్య లడ్డూ లంబోదరుడి అవతారమెత్తాడు. ఆ రూపంలోనే భక్తులు సమర్పించే ఉండ్రాళ్లు ఆరగించడానికి నగరంలోని 48వ వార్డు ప్రకాష్‌నగర్‌కు అరుదెంచాడు. అదేనండి.. చవితి నవ రాత్రులను పురస్కరించుకుని ప్రకాష్‌నగర్‌లోని ఏడడుగుల సెంటర్ వద్ద డైనమిక్ గైస్ అసోసియేషన్ సభ్యులు ఈ లడ్డూ వినాయకుడిని ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు. ఆరడుగులున్న ఈ విగ్రహ తయారీకి 200 కేజీల బరువున్న మూడువేల లడ్డూలను వినియోగించారు.

ఇదొకటేనా అంటే.. అబో చాలానే ఉన్నాయి.. పర్యావరణహిత మట్టి గణపతులతోపాటు సామాజిక స్పృహ కలిగించే గణనాథులు, బిస్కెట్లు, కూరగాయల రూపంలో ప్రతిష్టితమైన వినాయకులతో నగరంలోని గణేష్ మండపాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

-ఫొటో ఫీచర్లు

3, 20లో

మీ వ్యక్తిగతం సొంతం

• రైట్ టు ప్రైవసీపై సుప్రీం చారిత్రక తీర్పు

• హర్షించిన నగరవాసులు



సెంటర్‌స్ప్రెడ్‌లో..

మత్తు ఇంజెక్షన్ల ముఠా అరెస్ట్

5లో

• మద్యం తాగి యువకుల వీరంగం

• అడ్డుకోబోయిన డ్రైవర్‌కు కత్తిపోట్లు

• తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి

• వినాయక చవితి రాత్రి విషాదం

అంతం చూసిన.. మత్తు కత్తి

మత్తు ఓ జీవితాన్ని అంతం చేసింది.. ఒక కుటుంబాన్ని అనాథను చేసింది.. వినాయక చవితి సంబరాల్లో ఉన్న ఆ ప్రాంతవాసులను గడగడలాడించి, విషాదంలో ముంచెత్తింది.

పండుగ పూట.. రాత్రివేళ పూటగా మద్యం సేవించిన ఇద్దరు యువకులు కత్తితో హల్‌చల్ చేశారు. అక్కడి యువకులు అడ్డుకోవడంతో పలాయనం చిత్తగించినా.. కొంతసేపటికి మరికొందరిని వెంటేసుకొచ్చి గలాటా సృష్టించారు. వారిని వారించడానికి ప్రయత్నించిన డ్రైవర్ రాజుపై దాడి చేసి.. విచక్షణారహితంగా కత్తితో పొడిచారు. అంతే రాజు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.

5లో



సంఘటన స్థలంలో రాజు మృతదేహం



పరిశ్రమల పరిరక్షణకు పోరాటం

ర్యాలీలో పాల్గొన్న సీపీఎం నేతలు రాఘవులు, నర్సింగరావు, గంగారావు, ప్రభావతి తదితరులు

12లో

- అనుసంధానలేమి, కోర్టు కేసులు
- కోర్టు కేసుల నుంచి తప్పించుకునేందుకే వార్డుల పెంపు ఎత్తుగడ
- ఇంతవరకూ జీవీఎంసీకి అందని ఆదేశాలు
- న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్న రాజకీయనేతలు

గ్రేటర్ ఎన్నికలపై నీలినీడలు



విశాఖసిటీ : గ్రేటర్ ఎన్నికలపై మళ్లీ నీలినీడలు అలముకుంటున్నాయి. ఐదేళ్లుగా ఊరిస్తూ వస్తున్న ప్రభుత్వం.. చివరకు వార్డుల సంఖ్య పెంచుతున్నట్లు చేసిన ప్రకటన అనంతర పరిణామాలు.. నగర ప్రజలకు ఉసూరుమనిపిస్తున్నాయి. 2014 సెప్టెంబర్ 2న మహా విశాఖ నగర పాలక సంస్థలో అనకాపల్లి, భీమిలి మున్సిపాలిటీలతో పాటు మరో 10 పంచాయతీలు విలీనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. భీమునిపట్నం పరిధిలోని కాపులుప్పాడు, చేపలుప్పాడు, కె.నగరపాలెం, నిడిగట్టు, జేవీ అగ్రహారం పంచాయతీలు విలీనాన్ని వ్యతిరేకిస్తూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రస్తుతం ఈ ఐదు పంచాయతీలు మినహా మిగిలిన ప్రాంతాల్లో జీవీఎంసీ పరిపాలన సాగుతోంది. ఈ ఐదు పంచాయతీలు మినహా మిగిలిన 72 వార్డులను 81కి పెంచుతూ ప్రభుత్వం ఈనెల 16న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇంతవరకూ బాగానే ఉన్నా.. ఇక్కడే అసలు సమస్య మొదలైంది.

అనుసంధానం లేకుండా ఎలా..?

ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వగానే వార్డుల విభజన ప్రక్రియ ప్రారంభమైపోతుందని అంతా ఊహించారు. కానీ జీవోలో స్పష్టత లేకపోవడంతో సందిగ్ధత మొదలైంది. దీంతో విభజన చేపట్టడం అంత సులభతరం కాదని జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు. భీమిలిని జీవీఎంసీలో కలపాలంటే ఈ ఐదు పంచాయతీలనూ కలపాల్సిందే. అవి లేకపోతే.. భీమునిపట్నానికి, జీవీఎంసీకి అనుసంధానం ఉండదు. దీంతో ఎలా ప్రక్రియ ప్రారంభించాలని అధికారులు మల్ల గుల్లాలు పడుతున్నారు. విభజన ప్రక్రియకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే వెంటనే తమ సందేహాల్ని తెలియజేసేందుకు ఓ లేఖను సిద్ధం చేశారు. భీమిలిని కలపాలంటే ఐదు పంచాయతీల్ని విలీనం చేయాలి ఇది సాధ్యమేనా..? అలాగే భీమిలిని విడిచిపెట్టి ప్రక్రియ కొనసాగించాలా.? దీనికి తోడు గతంలో విలీనంపై దాఖలు చేసిన కోర్టు కేసులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. అవి పరిష్కరించకుండా ప్రక్రియ ఎలా ప్రారంభించమంటారు.? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతామని అధికారులు చెబుతున్నారు.

కోర్టు నుంచి తప్పించుకునేందుకే..

మరోవైపు ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ కేవలం ప్రకటనకు మాత్రమే పరిమితమైపోతుందని వివిధ రాజకీయ వర్గాల వాదన. ఈ వార్డుల సంఖ్య, విభజన ప్రక్రియ ప్రతిపాదనల్ని 2016లో జీవీఎంసీ అధికారులే ప్రభుత్వానికి పంపారు. దాన్నే ప్రభుత్వం జీవో రూపంలో విడుదల చేసిందే తప్ప కొత్తగా అందులో పొందు పరిచిందేమీ లేదని గ్రేటర్ ఉన్నతాధికారి ఒకరు చెప్పడం గమనార్హం. ఇన్ని సందిగ్ధతల నడుమ విభజన చేయలేమనేది అధికారుల వాదన. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల విషయంలో హైకోర్టు ప్రభుత్వాన్ని తీవ్రంగా మందలించిన విషయం విదితమే.. ఈ నేపథ్యంలో గ్రేటర్ విశాఖ ఎన్నికలపైనా కోర్టులో కేసులు నడుస్తుండటంతో అదే తీర్పు రిపీట్ కాకూడదనే ఉద్దేశంతో.. ప్రభుత్వం ఈ వార్డుల పెంపు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణపై ప్రజాప్రయోజన వ్యాజ్యం ఉన్నందున.. సర్కారు కొత్త ఎత్తుగడతో ముందుకెళ్తోంది. ఎన్నికల నిర్వహణ కోసమే వార్డులు పెంచుతున్నామని కోర్టుకు చెప్పే అవకాశముంది. దీనికి కొంత గడువు కోరి మరికొన్ని నెలల పాటు ఎన్నికల్ని వాయిదా వేసే యోచనలో ప్రభుత్వం కపట నాటకమాడుతోంది.

ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలివ్వలేదు



ప్రభుత్వానికి ఏడాది క్రితమే ఈ విభజన ప్రక్రియకు సంబంధించిన నివేదిక అందించాం. ఈ మేరకు జీవో విడుదల చేసింది. కానీ ఇప్పటివరకూ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలూ మాకు అందలేదు. అందిన వెంటనే ప్రక్రియ ప్రారంభించేందుకు ఉపక్రమిస్తాం. ఇప్పటి వరకైతే మా తరపున వార్డుల విభజనకు సంబంధించిన ఎలాంటి పని ప్రారంభించలేదు.

– హరినారాయణన్, జీవీఎంసీ కమిషనర్

చట్టపరంగా తాడోపేడో..



హైకోర్టులో దాఖలు చేసిన పిల్‌ను చూపిస్తున్న కాంగ్రెస్ నగర కార్యదర్శి కె.గోపాల్‌రెడ్డి

గ్రేటర్ ఎన్నికల విషయంలో నగర ప్రజలను ఐదేళ్లుగా మభ్య పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మరోసారి వార్డుల పెంపు జీవోతో కొత్త నాటకానికి తెర తీసిందని కాంగ్రెస్ పార్టీ నగర కార్యదర్శి కె.గోపాల్‌రెడ్డి విమర్శించారు. దొండపర్తిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టులో తాను ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల విషయంలో ప్రభుత్వం కోర్టును తప్పుదారి పట్టించేందుకే ఈ జీవో జారీ చేసినట్లు అనిపిస్తోందన్నారు. పిల్ త్వరలోనే బెంచ్‌ముందుకు వచ్చే అవకాశముందని తెలిపారు. దీనికి తోడు గ్రేటర్ ఎన్నికలు త్వరితగతిన నిర్వహించాలంటూ మరికొంత మంది పిటిషన్లు దాఖలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. వార్డుల విభజన పేరుతో ప్రభుత్వం తప్పించుకునేందుకు ప్రయత్నిస్తే.. చట్టపరంగా పోరాడి తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.

95 శాతం ఫిర్యాదులు సివిల్ తగాదాలవే..

- మిగిలిన ఫిర్యాదులపైనే సిట్ దర్యాప్తు
- ఆధారాల్లేకుండా కేసులు పెట్టలేదు
- కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్య

విశాఖ సిటీ : భూ కుంభకోణాలపై పక్కా ఆధారాలు ఉన్న వారిపైనే కేసులు నమోదు చేశామని కలెక్టర్ వ్యాఖ్యానించారు. శనివారం మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడిన ఆయన సిట్ దర్యాప్తుపై పలు అంశాల్ని వెల్లడించారు. సిట్‌కు వచ్చిన ఫిర్యాదుల్లో 95 శాతం వరకూ సివిల్ తగాదాలేననీ.. వాటిని కోర్టులో పరిష్కరించుకోవాల్సినవేనన్నారు. మిగిలిన 5 శాతం అంటే 200 నుంచి 300 వరకూ కేసుల్ని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణకు స్వీకరించిందని తెలిపారు. ప్రతి ఫిర్యాదుపైనా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామనీ.. ఆక్రమణలకు సంబంధించి క్రిమినల్ కోణంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఉద్యోగులు క్రిమినల్ చర్యలకు పాల్పడిన దగ్గర మాత్రమే కేసులు ఫైల్ చేస్తున్నామని వివరించారు. ఎవరిపైనా ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం లేదని పునరుద్ఘాటించారు. ఇప్పటి వరకూ పరిశీలించిన ఫిర్యాదుల మేరకు దాదాపు 30 మందికి షోకాజ్‌లు ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. వచ్చిన వాటిలో ఉన్న సివిల్ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదుల్లో 300 మందికి సలహాలతో కూడిన సమాధానాలు పంపామన్నారు. వ్యవహారం ఎప్పుడు జరిగింది.. ఆ సమయంలో ఉన్న ఉద్యోగులెవరనే అంశాల్ని పరిశీలించి రిటైర్ అయిన ఉద్యోగుల్ని ప్రశ్నిస్తున్నామని స్పష్టం చేశారు. రిటైర్డ్ అధికారులకు ఇంత వరకూ నోటీసులు ఇంతవరకూ ఇవ్వలేదన్నారు. భూములు ఎలా ఆక్రమణలకు గురైందనే విషయంపై ప్రాథమిక నిర్ధారణకు వచ్చి ఆ పై షోకాజ్ నోటీస్ జారీ చేస్తున్నామన్నారు. షోకాజ్ అందుకున్నాక వారిచ్చిన వివరణ బట్టి తదుపరి చర్యలపై ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. గడువు ముగుస్తున్న తరుణంలో విచారణ పూర్తి చేసేందుకు మరికొంత సమయం కావాలని సిట్ బృందం కోరిందనీ, ప్రభుత్వం నుంచి నిర్ణయం రాలేదన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం అభివృద్ధి పనులపై అధికారలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహనిర్మాణాలకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ గృహ నిర్మాణాలకు సంబంధించిన నిర్దేశించిన లక్ష్యాలను సెప్టెంబరు నెలాఖరు నాటికి సాధించాలన్నారు. గృహ నిర్మాణాల పనుల పురోగతిపై సమావేశాలు నిర్వహించేటప్పుడు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలను దృష్టిలో పెట్టాలన్నారు. హుద్‌హుద్ గృహనిర్మాణాల పనులను కూడా వేగంగా పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ గిరిజనాభివృద్ధి సంస్థ ఎంపిక చేసిన అరకు మండలంలో పనులు పూర్తిచేయాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో జయప్రకాష్ నారాయణ్, హౌసింగ్ పీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి నాగార్జునరెడ్డి



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న జస్టిస్ నాగార్జునరెడ్డి

సింహాచలం (పెందుర్తి) : శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం సాయంత్రం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జునరెడ్డి దర్శించుకున్నారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని అంతరాలయంలో అష్టోత్తరంపూజ నిర్వహించారు. నాలుగు వేదాలతో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి ప్రసాదాన్ని ఈవో కె.రామచంద్రమోహన్ అందజేశారు.

29న ఆర్కే బీచ్‌లో స్పోర్ట్స్ కార్నివాల్

విశాఖ స్పోర్ట్స్ : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖ సాగర తీరంలో స్పోర్ట్స్ కార్నివాల్ నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం 6.30 గంటలకు ఆర్కేబీచ్‌లో ప్రారంభం కానుండగాం వైఎంసీఏ వరకు సాగనుంది. డీఎస్ఏ ఆధ్వర్యంలో జిల్లాలోని క్రీడాసంఘాలు, క్రీడాకారులు ఈ కార్నివాల్‌లో పాల్గొనున్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల్ని సన్మానించనున్నారు.

కానిస్టేబుల్ సస్పెన్షన్

పెందుర్తి : పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎం.ఈశ్వరరావు సస్పెన్షన్‌కు గురయ్యారు. అతడు డిపార్టుమెంట్‌కు చెందిన ట్రాఫిక్ ద్విచక్రవాహనాన్ని తన స్నేహితుడికి రెండు రోజుల క్రితం ఇచ్చాడు. ఆ బైక్ నడుపుతున్న స్నేహితుడి ఫొటోలను కొందరు కమిషనర్‌కు చేరవేశారు. కమిషనర్ దీనిపై విచారణ చేసి కానిస్టేబుల్ ఈశ్వరరావును సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

బ్రిడ్జిపై నుంచి పడి వ్యక్తి మృతి

నక్కపల్లి(పాయకరావుపేట): పాయకరావుపేట మం డలం నామవరంలో బ్రిడ్జిపైనుంచి జారిపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి కుటుంబ సభ్యులు తెలి పిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెం దిన చందక రామస్వామి శివాజీ(40) శుక్రవా రం అర్ధరాత్రి సమయంలో నామవరం నుంచి గుంటపల్లి వెళ్లే బ్రిడ్జిపై నుంచి నడచి వెళ్తూ ప్రమాదవ శాత్తూ జారి కిందపడ్డాడు.ఈ ఘటనలో శివాజీ తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు.ఇంటియజమాని దుర్మరణం పాలవడంతో కుటుంబం వీధిన పడింది.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడి మృతి



సూర్యారావు (ఫైల్)

పెందుర్తి : వృద్ధుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన పెందుర్తి దరి గొల్లవిల్లివానిపాలెంలో చోటుచేసుకుంది. పెందుర్తి సీఐ మురళి అందించిన వివరాలు ప్రకారం గొల్లవిల్లిపాలేనికి చెందిన దిగుమర్తి సూర్యారావు(82) అవివాహితుడు. ఇతను తన అన్న కొడుకు దిగుమర్తి వెంకటరమణ ఇంట్లో ఉంటున్నాడు. సూర్యారావు కాలకృత్యాలు తీర్చుకునేందుకు ప్రతి రోజూ బహిర్భూమికి వెళ్తుంటాడు. ఈనెల 23న ఉదయం ఇంటి నుంచి బయటకి వెళ్లిన అతడు తిరిగిరాలేదు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు గాలిస్తున్నారు. ఈ తరుణంలోనే గొల్లవిల్లిపాలెంలోని తోటల్లో గుర్తుతెలియని మృతదేహం బాగా పాడై ఉందని సమాచారం అందుకున్న పెందుర్తి పోలీసులు మిస్సింగ్ కేసులను పరిశీలించారు. అక్కడికి వచ్చిన సూర్యారావు బంధువులు తెలిపిన ఆధారాలు, మృతుడు ఆనవాళ్లు సరిపోవడంతో అనుమానాస్పద మృతి కింద కేసును మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏకదంతాయ.. బహురూపాయ

గణేశునికి సమకాలీన శోభ

దైనందిన జీవనంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలెన్నో.. ఈ నేపథ్యంలో తరచూ మంచిచెడుల మధ్య సంఘర్షణ జరుగుతూనే ఉంటుంది. తాము పరిష్కరించలేని సమస్యలు వచ్చినప్పుడు దేవుడిపైనే భారం వేస్తుంటారు. అలా సమకాలీన సమస్యలు పార్వతీ తనయుడి దృష్టికి తీసుకువెళ్తే.. ఆ వినాయకుడే విశాఖ వస్తే ఎలా స్పందిస్తారు అన్న కాన్సెప్ట్‌లో ప్రతిష్టించిన ప్రతిమలివి. దేశానికి వెన్నెముక రైతే అంటూ సేద్యం చేస్తున్నట్లుగా, దేశరక్షణలో పాలుపంచుకునే సైనికుడిగా.. జీఎస్టీపై జరిగే చర్చలో తానూ పాలుపంచుకున్నట్లుగా.. చెడుమార్గాన పట్టిన యువతను సన్మార్గాన పెట్టే శ్రేయోభిలాషిగా.. ఇంకా ఎన్నో రూపాలలో ఆయనను ఊహించుకుని రూపొందించిన విగ్రహాలివి. మరి ఈ సందేశ గణపతి ఏం చెబుతున్నారో మీరూ ఓ లుక్కేస్తారా మరి.. ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్



బుడిబుడి అడుగుల ప్రాయం నుంచి చిన్నారులపైనే ప్రాణం పెట్టుకుంటారు తల్లిదండ్రులు. చేయి పట్టుకుని మంచి మార్గంలోకి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తుంటారు. కానీ చెడు స్నేహాలు పట్టి.. దురలవాట్లకు బానిసలై వారిని కష్టపెడుతున్నవారు కొందరైతే.. భరించలేని ఒత్తిడితో జీవితాన్నే అంతం చేసుకుని కన్నవారికి కడుపుకోతను మిగులుస్తున్నారు మరికొందరు. తాము చేస్తున్న పనుల గురించి ఒక్క క్షణమైనా ఆలోచిస్తే.. విచారించాల్సిన పనే లేదంటూ ఉద్బోధిస్తున్న గణనాథుడిగా కంచరపాలెం అశోక్‌నగర్‌లో కొలువుదీరాడు.

మద్యంపై పోరుకు 'నేను సైతం'





బడి, గుడి వద్ద వైన్‌షాపులు నిబంధనలకు విరుద్ధం. వారికి మద్దతు ఇస్తున్నట్లుగా 'నా గుడి వద్ద వైన్‌షాప్ వద్దు' అంటూ గణపతి కూడా దీక్షను చేపట్టినట్లుగా రూపొందించారు విగ్రహాన్ని. కంచరపాలెం పరిధి జవహర్‌లాల్ నగర్‌లో విజయ గణపతి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సెట్‌ను.

తానే ఓ సైనికుడై..



దేశ రక్షణలో ప్రాణాలర్పించే జవాను స్ఫూర్తిప్రదాత. సరిహద్దులో వారి సేవలు ప్రశంసనీయం. జమ్ముకాశ్మీర్‌లోని సీఆర్పీఎఫ్ శిబిరంపై ఆత్మాహుతి దాడికి యత్నించిన ఉగ్రవాదులను అంతమొందించిన బృందంలో ఓ సైనికుడిగా చెక్కిన వినాయకుడి ప్రతిమ ఇది. బోర్డర్‌లో జవానుగా సేవలందిస్తున్న ఈ విగ్రహాన్ని పెదజాలరిపేటలో ప్రతిష్టించారు.

జీఎస్టీపై నిలదీస్తూ..




వస్తు సేవల పన్ను (జీఎస్టీ)పై వినాయకుడు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసిన చిత్రమిది. ఆహారంపై, వస్త్రాలపై భారం మోపడం సరికాదంటూ తెలుగు రాష్ట్రాల ప్రజల తరఫున ప్రధాని మోదీ, ఆంధ్ర, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు, కేసీఆర్‌లను నిలదీస్తున్న గణేశుడి నమూనా ఇది. కంచరపాలెం యల్లబిల్లి వారి వీధిలో ఏర్పాటు చేశారీ విగ్రహాన్ని.

అన్నదాతకు ప్రతినిధిగా..



పచ్చని పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు. ప్రగతి పరుగులు పెడుతున్నా సేద్యానికి దూరం కాకూడదంటూ తానూ పొలం దున్నుతున్న గణేశుడిని పై చిత్రంలో చూడవచ్చు. కుటుంబమంతా పొలంలోనే గడిపే దృశ్యాలు గ్రామాల్లో ఇప్పటికీ మనకు కనిపిస్తాయి. అటువంటి సజీవ చిత్రమే ఇది. తిమ్మాపురంలో ఏర్పాటు చేశారీ ప్రతిమను. - కొమ్మాది(భీమిలి)

కడలిలో జీవనపోరాటం



సాగరం ఎందరో మత్స్యకారులకు జీవనాధారం. ఆటుపోట్లు ఎదురైనా నిబద్ధతతో సాగాలనే సందేశాన్నిస్తున్నట్లుగా గణేశుడి కుటుంబమంతా మత్స్యవేటలో ఉన్నట్లుగా రూపొందించిన ప్రతిమ. ఫిషింగ్ హార్బర్ వద్ద మత్స్యకారుల వేషధారణలో శివపుత్రుడి చిత్రమిది..

తోబుట్టువులతో కొలువుదీరి..


ఏకదంతాయ .. బహురూపాయ అన్నట్లుగా పూరీ జగన్నాథుని అలంకరణలో కనువిందు చేశారు విఘ్నేశ్వరుడు. సుభద్రా, బలభద్ర సమేతంగా జగన్నాథుడు కొలువుదీరిన రీతిగా సంతోషిమాత, కుమారస్వామితో మన గణనాథుడు దర్శనమిచ్చారు. జగన్నాథుని రథమే వేదికగా నీలమ్మ వేపచెట్టు వద్ద గణపతి నీలమాంబ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు..

- అల్లిపురం(విశాఖ దక్షిణం)





భవిష్యం



మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

29న జాబ్‌మేళా

మద్రిపాలెం: జిల్లా ఉపాధి కార్యాలయంలో మంగళవారం జాబ్‌మేళా జరుపుతామని జిల్లా ఉపాధి అధికారి(టెక్నికల్) సి.హెచ్.సుబ్బిరెడ్డి తెలిపారు. సిరిపురం ప్రాంతంలోని వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఆయా ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. పెయింటర్ ఉద్యోగానికి ఐటీఐలో ఫిట్టర్ ట్రేడ్ ఉత్తీర్ణత లేదా పదో తరగతి ఉత్తీర్ణతతోపాటు పెయింటింగ్‌లో అనుభవం గల వారు అర్హులన్నారు. 30 ఖాళీలు ఉన్నాయన్నారు. డెంటర్స్ ఉద్యోగానికి వెల్డర్ ట్రేడులో ఐటీఐ ఉత్తీర్ణత లేదా డెంటింగ్‌లో అనుభవంతో పాటు పదో తరగతి ఉత్తీర్ణత గలవారు అర్హులన్నారు. 20 ఖాళీలు ఉన్నట్టు వెల్లడించారు. అలాగే డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ ఉద్యోగానికి తేలికపాటి లేదా భారీ వాహనాల డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. 10 ఖాళీలు ఉన్నాయన్నారు. పై అన్ని ఉద్యోగాలకు అభ్యర్థుల వయస్సు 20 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలన్నారు. నెలకు జీతంగా రూ.9 వేలు, ఇతర ఇన్సెంటివ్‌లు ఇవ్వబడతాయన్నారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఏదైనా డిగ్రీ విద్యార్హత, 30 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఖాళీలు 30 ఉన్నాయన్నారు. జీతం నెలకు రూ.19 వేలతో పాటు ఇన్సెంటివ్‌లు సంస్థ చెల్లిస్తుందని వివరించారు. అర్హత, ఆసక్తి గల పురుష అభ్యర్థులు పాత ఐటీఐ జంక్షన్ ప్రాంతం జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ధ్రువ పత్రాలతో నేరుగా హాజరుకావాలని కోరారు.

కార్పొరేట్ నుంచి విద్యా వ్యవస్థను కాపాడుదాం

విద్యా వికాస వేదిక ఆధ్వర్యంలో సదస్సు నేడు

అగనంపూడి (గాజువాక): విద్యను వ్యాపార పరంగా మార్చిన కార్పొరేట్ సంస్థలను అడ్డుకోవల్సిన ప్రభుత్వం, వాటికి రెడ్ కార్పెట్ వేసేందుకు కుట్ర పన్నుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి పి.రాధారాణి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఒక ముసాయిదాను ఉంచిందని, ముసాయిదా చట్టంగా మారితే విద్యా వ్యవస్థ మొత్తం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లనున్నదని పేర్కొన్నారు. వీటిని అడ్డుకోడానికి అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని వివేకానంద ఫంక్షన్ హాలులో విద్యా వికాస వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మేధావులు, విద్యావేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

నేడు వంటల పోటీలు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు):

బీచ్‌రోడ్డులోని నోవొటల్‌లో ఆదివారం వంటల పోటీలు నిర్వహించనున్నట్లు ది హిందూ ఏజీఎం జి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఇంటి వద్ద వంటలు తయారీ చేసుకొని పోటీలో పాల్గొనాలని పేర్కొన్నారు. పోటీదారులు ఒక వంట మాత్రమే చేయాలని తెలిపారు. వంట రుచి, రంగు, ప్రెజెంటేషన్ ఆధారంగా విజేతలను ప్రకటిస్తామన్నారు. విజేతలకు మూడు విలువైన బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు vantalapoti@ gmail. com మెయిల్‌కు లేదా 0891–2536159/98494 98771 నంబర్లుకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

నేడు పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

మురళీనగర్ (విశాఖ ఉత్తరం):

కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు సంఘం గౌరవాధ్యక్షుడు, కళాశాల ప్రిన్సిపాల్ డి.ఫణీంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజీలోని సెంట్రల్ ఏసీ ఆడిటోరియంలో ఉదయం 9.30 గంటలకు సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	29,720
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	27,780
వెండి కిలో ధర	40,000

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	362.00
విజయనగరం	366.00
శ్రీకాకుళం	366.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





వివేకం : కామేశ్వరి : మద్దిలపాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, లీలా మహల్, విశాఖపట్నం, ఫోన్: 2562480, 11.00, 2.30, 6.30, 9.15,సంగం : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 : (104 ఏరియా) ఫోన్: 2558658, 6.00, 9.00, వీ మ్యాక్స్ సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

వీఐపీ-2 : శ్రీవెంకటేశ్వర : విశాఖ పట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ

అర్జున్‌రెడ్డి : మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00, కిన్నెర : మద్దిలపాలెం: 6525600, 11.00, 2.30,6.15, 9.45, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్ ఎ2

ఆనందో బ్రహ్మ : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00, వీ మ్యాక్స్ స్క్రీన్–2, 11.15, 2.30, 6.15, 10.00, శ్రీకన్య విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30,

నేనేరాజు నేనే మంత్రి : జ్యోతి : విశాఖ పట్నం. ఫోన్: 2788788, 11.00,2.30, 6.15,9.30, శ్రీరామా : విశాఖపట్నం ఫోన్: 2552445, 11.00, 2.45, 6.15, 9.45, ఊర్వశి : కంచరపాలెం, 10.45, 2.00, 5.35, 9.00 సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

జయ జానకి నాయక : శరత్ విశాఖ పట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45, రమాదేవి : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30,2.30, 6.30, 10.00, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1(104 ఏరియా) ఫోన్: 2558658, 10.45 2.00, 5.35, 8.40.

లై : వెంకటేశ్వర : ఫోన్: 2565 566, 11.00, 2.30, 6.15, 9.30,

నక్షత్రం : వీ మ్యాక్స్ స్క్రీన్–1 ఫోన్: 6060999, 10.30, 1.45, 5.40, 8.45,

ఫిదా : జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,

గౌతమ్‌నంద : పరమేశ్వరి : కంచర పాలెం 10.30, 1.45, 5.40, 8.45,

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు – ఖాళీ లేవు
- రూ.500 గదులు – ఖాళీ లేవు



సేవలు

- సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
- వసంతోత్సవం – ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

కారు డ్రైవర్ దారుణ హత్య

- మద్యం మత్తులో చెలరేగిపోయిన దుండగులు
- అడ్డు వచ్చిన వారిపై కత్తులతో విచక్షణారహితంగా దాడి
- సంఘటన స్థలంలోనే కన్నుమూసిన ఓ యువకుడు



పోలీసుల అదుపులో గాయాలతో ఉన్న వినయ్



కుటుంబ సభ్యులతో రాజు (ఫైల్ ఫొటో)

మర్రిపాలెం (విశాఖ ఉత్తరం) / ఎన్ఏడీ జంక్షన్ (విశాఖ పశ్చిమం) : పండుగ పూట పూటుగా మద్యం సేవించిన కొందరు కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఓ కారు డ్రైవర్‌ను కిరాతకంగా హత్య చేశారు. చిన్నపాటి వివాదం కాస్త పెద్దదిగా మారి ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ ఘటనతో ప్రజలు హడలిపోయారు. భయంతో పరుగులు తీశారు. ఎయిర్‌పోర్ట్ జోన్ పోలీసులు, స్థానికులు తెలియజేసిన వివరాల ప్రకారం... మర్రిపాలెం ప్రధాన రహదారిలోని మద్యం దుకాణం వద్దకు రాత్రి 8 గంటల సమయంలో బైక్ మీద ఇద్దరు యువకులు వచ్చారు. మద్యం సేవించి తమతో ఎవరైనా కొట్లాటకు వస్తారా అంటూ హడావిడి చేశారు. జేబులోని కత్తులు చూపించి భయం కలిగించారు. దీంతో అక్కడే ఉన్న కొందరు అడ్డుపడ్డారు. అనంతరం ఆ ఇద్దరి యువకులకూ దేహశుద్ధి చేయడంతో బైక్‌తో ఉడాయించారు.

మళ్లీ వచ్చి బీభత్సం

స్థానికులు దేహశుద్ధి చేయడంతో వెళ్లిపోయిన ఇద్దరు యువకులూ మళ్లీ రాత్రి 11 గంటల సమయంలో కొంతమందిని వెంటబెట్టుకుని వచ్చారు. తమ మీద చేయి చేసిన వారి అంతు చూస్తామంటూ బీభత్సం సృష్టించారు. అదే సమయంలో మర్రిపాలెం మహారాణి వీధికి చెందిన కారు డ్రైవర్ కోశెట్టి రాజు(30) వారిని వారించే ప్రయత్నం చేశాడు. అప్పటికే రెచ్చిపోయిన వారంతా మారణాయుధాలతో రాజు మీద దాడికి పాల్పడ్డారు. విచక్షణారహితంగా కత్తులతో పొడిచారు. దీంతో రాజు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం వారంతా పరారయ్యారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో రాత్రి విధులలో ఉన్న వెస్ట్ ఏసీపీ ఎల్.అర్జున్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యకు గురైన రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

మద్యం షాపు వద్ద వివాదమే కారణం!

మర్రిపాలెంలో మద్యం దుకాణం వద్ద వివాదంతో దాడి జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. తొలుత ఇద్దరు యువకులు వీరంగం చేయడంతో కొందరు అడ్డుపడి బుద్ధి చెప్పారు. దీంతో రెచ్చిపోయిన ఆ ఇద్దరు స్నేహితులతో మరలా వచ్చి హత్యకు పాలపడినట్టు పోలీసులు వాంగ్మూలం నమోదు చేశారు. చిన్నపాటి వివాదం మద్యం మత్తులో హత్యకు దారి తీసినట్టు భావిస్తున్నారు.

తలకు గాయంతో ఫిర్యాదు

తన మీద గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని వినయ్ అనే యువకుడు ఎయిర్‌పోర్ట్ పోలీసులకు శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. అయితే కారు డ్రైవర్ రాజు హత్య కేసులో వినయ్ ప్రమేయం ఉందన్న విషయమై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతుడు రాజు మీద కత్తులతో దాడికి పాల్పడింది వినయ్, అతని స్నేహితులు అనే అనుమానాలు పోలీసులు వ్యక్తం చేస్తున్నారు.

ఊహించని పరిణామం!

ఇంటి నుంచి బయటకు వచ్చిన కారు డ్రైవర్ రాజు నిమిషాల వ్యవధిలో హత్యకు గురయ్యాడు. అప్పటి వరకూ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపిన రాజు మృతి చెందాడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు బిత్తరపోయారు. రక్తపు మడుగులలో ఉన్న రాజు మృతదేహం చూసి బోరున విలపించారు. మృతుడు రాజుకి భార్య స్వర్ణ కుమారి(22), కుమార్తె గాయిత్రి (5), కుమారుడు హర్షవర్ధన్(3) ఉన్నారు.

పోలీసులలో ఉత్కంఠ...

శుక్రవారం రాత్రి కంచరపాలెం, ఎయిర్‌పోర్ట్ పోలీసులు ఉరుకులు పరుగులు పెట్టారు. మర్రిపాలెం, కంచరపాలెంలో హత్యలు జరిగాయని సమాచారం అందడంతో హడలిపోయారు. మర్రిపాలెం రోడ్డులో హత్య జరగడం నిజమని నిర్ధారించారు ఎయిర్‌పోర్ట్ పోలీసులు. అదే సమయంలో జ్ఞానాపురం రైల్వేస్టేషన్ పార్కింగ్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య కొట్లాట జరిగింది. కొట్లాటలో ఒక వ్యక్తి మృతి చెందాడని సమాచారం అందడంతో మరో హత్య అంటూ పుకారు నెలకొంది. అయితే ఆ ఇద్దరు వ్యక్తులు గాయాలతో ఉన్నట్టు తెలిసి ఊపిరి పీల్చుకున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



ఆనందపురం (భీమిలి) : మండలంలోని వెల్లంకిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఏఎస్ఐ ఎం.రాజబాబు తెలిపారు. సాయిరామ్ పార్లర్‌కు ఎదురుగా ఉన్న టైర్లు రీ బటన్ షాపు పక్కన గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్టు కొంత మంది గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఏఎస్ఐ రాజబాబు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. మృతుని వయసు 40 నుంచి 50 సంవత్సరాలు వరకూ ఉంటుందని, నీలం రంగు ఆఫ్ ఫ్యాంట్ తెలుపు, సిమెంట్ రంగు అడ్డ చారలు గల టీషర్ట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుని శరీరంపై గాయాలు లేవని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 08933222133, 8886385996 నంబర్లకు సమాచారం అందించాలని ఏఎస్ఐ రాజబాబు కోరారు.

ట్యాంకర్ బోల్తా



లంకెలపాలెం రహదారిలో బోల్తాపడిన ట్యాంకరు

పరవాడ (పెందుర్తి) : లంకెలపాలెం – పరవాడ రహదారిలో శుక్రవారం ఉదయం ట్యాంకరు బోల్తాపడింది. అదృష్టవశాత్తూ సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. పరవాడ నుంచి లంకెలపాలెం వైపు వెళ్తున్న యాష్ ట్యాంకర్ ఈ.బొనంగి ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ఓ వ్యక్తిని తప్పించే క్రమంలో అదుపు తప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో ట్యాంకరులో ఉన్న సిబ్బంది చాకచక్యంగా తప్పించుకోవడంతో గాయాలు కాలేదు. బోల్తాపడిన ట్యాంకరు వల్ల రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

మత్తు ఇంజెక్షన్లు అమ్ముతున్న ముగ్గురి అరెస్ట్

174 ఫోర్ట్విన్ ఇంజెక్షన్లు, రూ.53,500 నగదు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న సీఐ బంగారుపాప



స్వాధీనం చేసుకున్న ఫోర్ట్విన్ ఇంజెక్షన్‌లు

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణం) : యువకులకు మత్తు కలిగించే ఫోర్ట్విన్ ఇంజెక్షన్లు అల్లిపురం ప్రాంతంలో అమ్ముతున్న ముగ్గురు నిందితులను హార్బర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు హార్బర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ బంగారుపాప వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన డెబాసిస్ పాడి మత్తు కలిగించే ఫోర్?ట్వన్ ఇంజెక్షన్‌లు అక్కడి నుంచి నగరానికి తీసుకొస్తున్నాడు. అనంతరం నగరానికి చెందిన బోడ శ్రీను, గంగిరెడ్ల గణేష్‌ల సహాయంతో అల్లిపురం ప్రాంతంలో యువతకు అమ్ముతున్నాడని చెప్పారు. ఒడిశాలో తక్కువ ధరకు లభ్యమయ్యే ఫోర్ట్విన్ ఇంజెక్షన్‌లను నగరంలో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే పాడిపై ఒడిశాలో పలు కేసులు నమోదయ్యాయన్నారు. నిందితులను శనివారం మధ్యాహ్నం కాన్వెంట్ కూడలిలో అరెస్ట్ చేశామని తెలిపారు. వీరి నుంచి 174 ఫోర్ట్విన్ ఇంజెక్షన్లు, రూ.53,500 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఎస్ఐలు వెంకటరావు, చిరంజీవి, ఏఎస్ఐ రాజారావు, హెచ్‌సీ కుమార్, షణ్ముఖరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డివైడర్‌పైకి దూసుకుపోయిన యాసిడ్ ట్యాంకర్



అగనంపూడి కూడలి వద్ద డివైడర్ పైకి దూసుకుపోయిన యాసిడ్ ట్యాంకర్

అగనంపూడి (గాజువాక) : తూర్పు గోదావరి నుంచి విశాఖ వస్తున్న యాసిడ్ ట్యాంకర్ అగనంపూడి డివైడర్‌పైకి దూసుకుపోయింది. ఈ సంఘటనలో సిగ్నల్ లైట్ల వ్యవస్థ, సీసీ కెమెరాలు ధ్వంసం కాగా, పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే... దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధి అగనంపూడి జాతీయ రహదారి ప్రధాన కూడలిలో శనివారం ఉదయం ఏడు గంటలకు జరిగిన సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. తూర్పు గోదావరి నుంచి గాజువాక ఆటోనగర్‌కు యాసిడ్ ట్యాంకర్ వస్తుండగా... అగనంపూడి కూడలి వద్ద అదుపు తప్పిన ట్యాంకర్ కూడలిలోని సిగ్నల్ స్తంభాన్ని ఢీకొట్టి డివైడర్ పైకి దూసుకుపోయింది. ఆ సమయంలో ఎవరూ అక్కడ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గంట తర్వాత అయితే కళాశాల, పాఠశాలల విద్యార్థులతోపాటు వివిధ సంస్థల ఉద్యోగులతో కూడలి కిటకిటలాడుతూ ఉంటుంది. ఉదయం ఏడు గంటలకు సంఘటన చోటు చేసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకుని ఎస్ఐ జగ్గారావు సంఘటన స్థలానికి చేరుకుని వాహనం తరలించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. అనంతరం కేసు నమోదు చేశారు.

కొండ తవ్వి.. ప్లాట్లుగా చేసి...



సర్వే నంబరు-1లో కొండను తవ్వేస్తున్న ఆక్రమణదారులు



తవ్వేసిన ప్రాంతంలో ప్లాట్‌గా తయారు చేసిన దృశ్యం

- ఎండాడలో దర్జాగా కబ్జాలు
- మంత్రి గంటా అనుచరుల నిర్వాకం
- అడ్డుకున్న యువసేనపై దౌర్జన్యం
- పోలీసులకు ఫిర్యాదు

సాగర్‌నగర్(విశాఖ-తూర్పు):

ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు భూబకాసురులు గెద్దల్లా వాలిపోతున్నారు. అవి కొండలా.. గుట్టలా అనే చూడకుండా రాంబంధుల్లా కాజేస్తున్నారు. కోట్ల విలువైన భూమికి ఎసరు పెడుతున్నారు. పట్టపగలు యథేచ్ఛగా ఎండాడలో ఈ భూదోపిడీ సాగుతున్నా రెవెన్యూ శాఖాధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. మంత్రి గంటా శ్రీనివాసరావు అనుచరులైన ఎండాడ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పులూరి గోవిందరావు(పొట్టి గోపి), చెట్టుపిల్లి రాంబాబులు దర్జాగా కొండలను పిండి చేసి ఆక్రమించేస్తున్నారు. పట్టపగలు ఇక్కడి కొండను తవ్వి ప్లాట్లుగా చదును చేసి విక్రయిస్తున్నారు.

తవ్వగా వచ్చిన తెల్లరాయిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా తెలిసిన రెవెన్యూశాఖ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందన్న విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే దశలవారీగా పదెకరాల విలువైన కొండను తవ్వేసి కోట్లకు పడగలెత్తారు. 60 గజాలు చొప్పున రెండు వందలకు పైగా ప్లాట్లు వేసి అమ్మేసుకుంటున్నారు. ఎండాడ బీసీ కాలనీలో నివాసముంటున్న ఈ ల్యాండ్ మాఫియా ముఠా ఆగడాలకు అడ్డు అదుపూ లేకుండాపోతోంది.

కొండను తవ్వేస్తున్నారు..

సర్వే నంబరు-1లోని కొండను పట్టపగలు ఉప్పులూరి చిన్న గోపి, చెట్టుపల్లి రాంబాబు, మరో ముగ్గురు వ్యక్తులు కలసి తవ్వేస్తున్నారు. ప్లాట్లుగా వేసి మళ్లీ గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలకు పాల్పడుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక యువసేన సభ్యులు వచ్చి కొండను తవ్వేస్తున్న వారిని అడ్డుకున్నారు. అయితే వీరిపై రాంబాబు, చినగోపి దౌర్జన్యానికి దిగారు. దీంతో బాధితులు పీఎంపాలెం పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు అందింది

ఎండాడ సర్వే నంబరు-1లో కొండను తవ్వేస్తూ కబ్జాకు పాల్పడుతున్న చెట్టుపిల్లి రాంబాబు, ఉప్పులూరి చినగోపిలపై యువసేన సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు అందింది. దీనిపై దర్యాప్తు చేసిన తర్వాత కేసు నమోదు చేస్తాం. – ఎం.లక్ష్మణమూర్తి, సీఐ, పీఎం పాలెం

ఆక్రమణలపై దర్యాప్తు

ఎండాడ ల్యాండ్ మాఫియాపై మా సిబ్బందితో దర్యాప్తు చేపట్టాం. ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయిస్తాం. తక్షణమే ఆక్రమణలను కూల్చడానికి ఉన్నతాధికారుల సూచనల కోసం ఎదురు చూస్తున్నాం. – ఎం.భాస్కరరెడ్డి, తహసీల్దార్, విశాఖ రూరల్

వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): నగరంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి పెదజాలరిపేటలోని ఆర్టీసీ డిపో వెనక తీరంలో అనుమతులు ఇచ్చారు. ఈ మేరకు ఎంవీపీ పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. తీరం వెంబడి బారికేడ్లను పెట్టారు. రాత్రి వేళల్లో విగ్రహాలు నిమజ్జనానికి అనువుగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఉత్సవ విగ్రహాలతో వచ్చే భక్తులంతా తీరం వద్దకు వెళ్లకుండా కట్టడి చేయడానికి పోలీసులను నియమించారు. భారీ విగ్రహాలను నిమజ్జనం చేయడానికి వీలుగా క్రేన్లను అందుబాటులో ఉంచారు. గజ ఈతగాళ్లను కూడా సిద్ధంగా ఉంచారు. నగర పరిధిలో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలను పెదజాలరిపేట వద్ద నిమజ్జనానికి అనుమతి ఇవ్వడంతో ఇక్కడి తీరం వద్ద మరో తొమ్మిది రోజుల పాటు సందడిగా ఉంటుంది.

మోసం చేసిన యువకుడి అరెస్ట్

సీతమ్మధార(విశాఖ ఉత్తర): ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన యువకుడిని ద్వారకా జోన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వివరాలిలా ఉన్నాయి. సీతంపేటకు చెందిన ఓ యువతికి డిగ్రీ చదివే సమయంలో స్నేహితుల ద్వారా నరేష్ అనే యువకుడితో పరిచయమైంది. అది పెళ్లి వరకు వెళ్లింది. దీంతో ఆమె పెళ్లి చేసుకోవాలని కోరగా.. నరేష్ నిరాకరించాడు. ఈ మేరకు బాధితులు ద్వారకాజోన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నిందితుడిని శనివారం అరెస్ట్ చేసి, కోర్టుకు తరలించామని సీఐ రాంబాబు తెలిపారు.

పోలీసులపై యువకుల దాడి

అనకాపల్లి: విధి నిర్వహణలో భాగంగా శంకరంలోని వివాదాన్ని పరిష్కరించేందుకు వెళ్లిన పోలీసులపై శంకరం ఎస్సీకాలనీకి చెందిన ముగ్గురు యువకులు దాడి చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని శంకరం రెవెన్యూ పరిధిలో గాలి సన్యాసమ్మ అనే మహిళ రెండుసెంట్ల స్థలంలో నివాసముండేది. కొంతకాలం కిందట ఆమె లంకెలపాలెం వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో టి.భూషణం అనే వ్యక్తి ఆ స్థలాన్ని కబ్జా చేశాడు. ఈ విషయం తెలుసుకున్న సన్యాసమ్మ కలెక్టర్, ఆర్డీవోలకు ఫిర్యాదు చేయడంతో ఆ స్థలంలో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అయితే సన్యాసమ్మకు అంత అవగాహన లేదని, ఎవరో ఇచ్చిన ప్రోత్సాహం మేరకే ఆమె ఫిర్యాదు చేసిందని భావించిన భూషణానికి చెందిన బంధువులు అదే కాలనీలో ఉంటున్న న్యాయవాది జల్లూరి భీమప్రసాద్‌పై అనుమానం ఏర్పర్చుకుని కక్షకట్టారు. శుక్రవారం రాత్రి భీమప్రసాద్ ఇంటిపై రాళ్లు విసరడంతో పాటు గొడవ సృష్టించేందుకు ప్రయత్నించారు. దీంతో భీమప్రసాద్ అనకాపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే ఎస్‌ఐ ఆదేశాల మేరకు ముగ్గురు కానిస్టేబుళ్లు శంకరం ఎస్సీకాలనీకి చేరుకున్నారు. వీరిపై జి.రాజు, టి.రవికుమార్, పి.కిరణ్‌కుమార్ అనే యువకులు తిరగబడి, దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్‌ఐ ఆదినారాయణరెడ్డి, ఏఎస్‌ఐతోపాటు కొందరి సిబ్బందితో కలిసి శంకరం ఎస్సీకాలనీకి వెళ్లగా ఎస్‌ఐపై కూడా దుర్భాషలాడారు. ఈమేరకు నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్‌ఐ ఆదినారాయణరెడ్డి తెలిపారు.

సబ్బవరంలోనూ సర్వేయర్ గణేష్ లీలలు

సబ్బవరం(పెందుర్తి): భూకుంభకోణం కేసులో అరెస్టయి సెంట్రల్ జైల్లో ఊచలు లెక్కపెడుతున్న ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ జి.ఎల్.గణేశ్వరరావు లీలలు సబ్బవరం వరకు వ్యాపించాయి. సబ్బవరం ఎస్‌ఐ టి.మల్లేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశాఖ కలెక్టరేట్‌లో జిల్లా సర్వే ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నప్పుడు గణేష్ మండలంలోని పెదగొల్లలపాలెంలో కొంత భూమి తన స్నేహితుడైన ఎక్స్ సర్వీస్‌మెన్ పేరున ఉందని, దానిని కొనుగోలు చేయాల్సిందిగా గుంటూరు జిల్లాలోని పాతేన్నూరులోని ఇందిరా కాలనీకి చెందిన పుట్ల అనిల్‌కుమార్‌ను కోరాడు. ఈ మేరకు ఏప్రిల్ 25, 2008లో ఆ స్థలానికి సంబంధించి నగదును గణేష్‌కు అనిల్‌కుమార్ ముట్టజెప్పారు. అనంతరం హైదరాబాద్‌లోని ముసాపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. తరువాత తను కొనుగోలు చేసిన స్థలాన్ని స్వాధీనం చేసుకొనేందుకు గొల్లలపాలేనికి అనిల్‌కుమార్ వచ్చారు. దీంతో అక్కడి స్థానికులు అడ్డుపడడంతో తాను మోసపోయానని గ్రహించి జనవరి 13, 2010లో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటి వరకు దర్యాప్తు పేరుతో పెండింగ్‌లో ఉంచారు. ఎట్టకేలకు సిట్ దర్యాప్తులో గణేశ్వరరావు అవినీతి బయట పడడంతో పీటీ వారెంట్ కింద కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు. జైలు అధికారుల అనుమతితో ఈ నెల 28న గణేష్‌ను కోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు. అయితే పెదగొల్లలపాలెంలో ఎంత భూమి విక్రయించాడు?, ఎంత డబ్బు తీసుకున్నాడు? భూ సర్వే నంబర్లు ఏంటి? వివరాలు తెలియరాలేదు.

గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమం

పెదవాల్తేరు(విశాఖ తూర్పు):

ముడసర్లోవలో కొద్ది రోజుల కిందట ఇరు వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాలిలా ఉన్నాయి. చినవాల్తేరు రెల్లివీధికి చెందిన 10 మంది యువకులు గత వారం ముడసర్లోవలో పిక్నిక్ వెళ్లారు. ఆరిలోవ 40 గజాల ప్రాంతానికి చెందిన పలువురు యువకులు కూడా అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో రెండు వర్గాల మధ్య చెలరేగిన వాగ్వాదం కొట్లాటకు దారిసింది. దీంతో ఆరిలోవ 40 గజాలకు చెందిన యువకలు చినావాల్తేరుకు చెందిన ఐదుగురిపై ఖాళీ సీసాలతో దాడికి పాల్పడ్డారు. వీరిలో చినవాల్తేరు రెల్లివీధికి చెందిన ఎస్.ఉషాకిరణ్ తలపై గాజుపెంకులు గుచ్చుకున్నాయి. దీంతో ఆయనను కేజీహెచ్‌కు తరలించారు. ఉషాకిరణ్ తలకు బలమైన గాయాలయ్యాయని వైద్యులు తెలిపారు. ఈయన పరిస్థితి విషమంగా ఉందనడంతో బంధువులు ఆందోళన చెందుతున్నారు.

మాచ్‌ఖండ్‌లో విద్యుదుత్పత్తికి బ్రేక్

- బొడ్డవరలో సాంకేతిక లోపమే కారణం
- 3 గంటల పాటు పనిచేయని జనరేటర్లు
- శ్రమిస్తున్న ప్రాజెక్టు సిబ్బంది
- జాడలేని ప్రాజెక్టు ఎస్ఈ, డీఈ



పనిచేయని జనరేటర్లు

ముంచంగిపుట్టు(అరకులోయ):

ఆంధ్ర- ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. శనివారం మధ్యాహ్నం నుంచి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. మాచ్‌ఖండ్ నుంచి అరకు మీదుగా బొడ్డవర ఫీడర్ మీదుగా విశాఖపట్నానికి విద్యుత్ సరఫరా అవుతోంది. అయితే శనివారం 2.30 గంటల సమయంలో బొడ్డవర వద్ద ఫీడర్ సాంకేత లోపం తలెత్తడంతో మాచ్ ఖండ్‌లో వినియోగంలో ఉన్న 1, 2, 4 ,5 జనరేటర్లపై దాని ప్రభావం పడింది. ఒకేసారి జనరేటర్లు పనిచేయడం మానాశాయి. స్పందించిన ప్రాజెక్టు సిబ్బంది.. అరకు విద్యుత్ ఫీడర్ నుంచి బ్యాక్ అఫ్ ఫీడింగ్ ద్వారా మరమ్మతులు ప్రారంభించి సాయంత్రం 6 గంటలకు 2వ నంబర్ జనరేటర్‌ను వినియోగంలోకి తీసుకువచ్చారు.

సాంకేతిక లోపం రాక ముందు వరకు ప్రాజెక్టులో 1,2,4,5 నంబర్ల జనరేటర్ల సాయంతో 75 మెగవాట్ల విద్యుదుత్పత్తి జరిగింది. శనివారం 3 గంటల పాటు విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడంతో గంటకు 75 మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగకుండా నిలిచిపోయింది. మిగిలిన 1,4,5 నంబర్ల జనరేటర్లను కూడా వినియోగంలోకి తీసుకు వచ్చేందుకు ప్రాజెక్టు సిబ్బంది రాత్రి దాటిని తీవ్రంగా శ్రమిస్తున్నారు.

జాడలేని ఎస్ఈ, డీఈ

ఇంతజరుగుతున్నా ఎప్పటికప్పుడు విద్యుత్ కేంద్రాన్ని పర్యవేక్షించాల్సిన ప్రాజెక్టు ఎస్ఈ బి.వి.భాస్కర్, డీఈ పి.ఉదయ్‌కుమార్‌ల జాడ మాత్రం కానరాలేదు. వీరిద్దరూ స్థానికంగా అందుబాటులోనే లేరు. విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడంతో కిందిస్థాయి ప్రాజెక్టు సిబ్బంది జనరేటర్లను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నా.. ఆ సమయంలో తగిన సూచనలు, సలహాలు ఇచ్చేవారే కరువయ్యారు. వారంలో ఒకటి రెండు రోజులు మాత్రమే ఇక్కడుంటారని, మిగిలిన రోజుల్లో మైదాన ప్రాంతానికే పరిమితమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
తగరపువలస - శ్రీనివాసరెడ్డి : 97053 47494
భీమిలి - రమణప్రసాద్ : 92475 73082
ఆనందపురం-శివాజీ :9908842421

■ పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం ■ ముచ్చట గొల్పుతున్న సెట్లు ■ వెలుగులీనతున్న విద్యుత్ సెట్టింగ్‌లు ■ భక్తి శ్రద్ధలతో పూజలు



తాటితూరు కూడలిలో కొబ్బరిపీచుతో వేసిన పచ్చటి కొండ నమూనా



పూజల్లో నాగభూషణరావు తదితరులు



తగరపువలస రాజవీధిలో గణనాధుని సేవలో భక్తులు



వేములవలసలో కోటను తలపిస్తున్న వినాయక మండపం

కొలువు తీరిన గణనాథులు

ఆనందపురం :

గణనాథుడు తొలిపూజలు అందుకున్నాడు. పల్లె, పట్టణం అనే బేధం లేకుండా వాడవాడలా కొలువు తీరాడు. భారీ సెట్టింగ్‌లు, మిరమిట్లు గొల్పే విద్యుత్ కాంతులతో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడుతోంది. వేములవలసలో 45 అడుగుల ఎత్తులో కోట తరహాలో ఏర్పాటు చేసిన మండపం ఎంతగానో ఆకట్టుకుంటోంది. కిలోమీటరు పొడవున జాతీయ రహదారి పై అలంకరించిన విద్యుత్ దీపాలు, ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తున్నాయి. మసీదు వినాయకుని ఆకారంలోను, విద్యుత్ దీపాలతో అలంకరించిన బోర్డులు, ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కోరాడ నాగభూషణరావు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య ప్రత్యేక పూజలు చేశారు.

ఉప్పొంగిన భక్తి బావం

కొమ్మాది: కొమ్మాది పరిసరప్రాంతాల్లో వినాయక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బీచ్‌రోడ్డులోని తిమ్మాపురం వద్ద ఫ్రెండ్లీ యూత్ ఆధ్వర్యంలో, కె. నగరపాలెం వద్ద నర్సింహయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

పద్మనాభం: మద్ది జంక్షన్‌లోని వినాయక విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు కంటుబోతు రాంబాబు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కంటుబోతు పైడిరాజు, రాంబాబు పాల్గొన్నారు. మద్ది గ్రామంలోని వినాయక విగ్రహం వద్ద ఎంపీపీ కె.పద్మ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఏకదంతుడికి విశేష పూజలు


తగరపువలస: భీమిలి మండలం తాటితూరు కూడలిలో దొర యూత్ ఆధ్వర్యంలో మండపాన్ని కొబ్బరిపీచుతో పచ్చటికొండ, లోపల గుహలను పోలిన నమూనాతో పాటు ఏర్పాటు చేసిన విగ్రహం ఆకట్టుకుంటుంది.**మధురవాడ:** వాంబేకాలనీలో ఆర్‌టీసీ బస్సు ఆకారంలో ఏర్పాటు చేసిన మండపం విశేషంగా ఆకట్టుకుంటోంది. వైఎస్సార్‌సీపీ 5వ వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు పిలకవానిపాలెం, మిథిలాపురి వుడా కాలనీ, చంద్రంపాలెం,వైఎస్సార్ కాలనీ తదితర ప్రాంతాల్లో గల 20 మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. పీవీజీ అప్పారావు, నాగోతి బాషా, మహేశ్వరరావు, ఎల్లాజీ, వైద్యుడు కాంతారావు, బి.పాపారావు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు


భీమునిపట్నం: భీమిలి పెద్ద బాజారు, చిన్నబాజారు ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేశారు. యంగ్‌స్టార్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకులు మహిషాసుర మర్ధిని ఆకారంలో 35 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన విగ్రహం ఆకట్టుకుంటోంది. ఊళ్లపేట వద్ద పోలమంబ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీకి గౌరవ అధ్యక్షుడిగా వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి అక్కరమాని మంగరాజు వ్యవహరిస్తుండగా అధ్యక్షుడు ఊళ్ల చిన్నారావు, సభ్యులు గరికిన వెంకట్, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి, పైడిరాజు, మహేష్, అజయ్ పాల్గొన్నారు.



చంద్రంపాలెంలో పూజల్లో పోతిన శ్రీనివాస్ తదితరులు



భీమిలిలో కొలువు తీరిన భారీ గణపతి



అన్నవరంలో కొలువు తీరిన ఉపాధ్యాయ గణపతి



సంగివలస ఊళ్లపేటలో ...

బీసీ వసతిగృహానికి వసతులు

డీబీసీడబ్ల్యూవో ప్రకాశరావు



హాజరు పట్టీలను పరిశీలిస్తున్న డీబీసీడబ్ల్యూవో ప్రకాశరావు

పద్మనాభం: పద్మనాభం బీసీ బాలుర వసతిగృహానికి శిథిలమైన తలుపులు తొలగించి కొత్తవి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎ.ఎస్.ప్రకాశరావు చెప్పారు. పల్లె నిద్రలో భాగంగా అధికారులు శనివారం సాయంత్రం పద్మనాభం బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థుల హాజరు పట్టీని పరిశీలించారు. మెనూ, పలు అంశాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వార్డెన్‌కు సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు మాట్లాడుతూ వసతి గృహానికి ప్రహరీ నిర్మించనున్నామన్నారు. మందుగా ఎంపీడీవో సి.హెచ్.నిర్మలాదేవి పద్మనాభం పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష జరిపారు.

కార్యక్రమాల్లో ఎంఈవో ఎస్.సూరిబాబు, ఈవోఆర్డీ జి.గోవిందరాజులు, పశు వైద్యాధికారి ఇ.దినేష్, ఏఈలు వెంకటేష్, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఎంఈవో ఎస్.సూరిబాబు పద్మనాభం ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత, కస్తూర్బా, అర్చకునిపాలెం, ఇసకలపాలెం ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు.

నిమజ్జనానికి గట్టి భద్రత



బీచ్‌వద్ద నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన బారికేడ్లు

భీమునిపట్నం : భీమిలి బీచ్‌లో వినాయకవిగ్రహాల నిమజ్జనానికి పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రతి రోజు రాత్రి సమయాల్లో మూడు మండలాల పరిధితోపాటు విజయనగరం జిల్లాలోని కొన్ని ప్రాంతాల నుంచి కూడా విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయి. కాగా తీరం వద్ద ఉండే గజ ఈతగాళ్లు ఇక్కడకు వచ్చే విగ్రహాలను తీసుకువెళ్లి నీటిలో నిమజ్జనం చేస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేశారు. అలాగే పోలీసులు ఎవరూ నీటివద్దకు వెళ్లకుంగా పర్యవేక్షిస్తారు. ప్రతి సంవత్సరం ఇలా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నిమజ్జనాలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ఈ సారికూడా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

ఘనంగా మధర్ థెరిస్సా జయంతి



మధర్ థెరిస్సా విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న దృశ్యం

భీమునిపట్నం: ఇక్కడ బీచ్ సమీపంలో జీసెస్ పార్కులోని మధర్ థెరిస్సా విగ్రహం వద్ద శనివారం ఆమె జయంతి ఘనంగా జరిగింది. మధర్ థెరిస్సా అవార్డు గ్రహీత, సీనియర్ అడ్వకేట్ కె.ఎస్.ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో ఏఎంజీ విద్యార్థులు థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ థెరిస్సా ఎవరు చేయలేని నిస్వార్థ సేవను చేశారని, ఆమె మార్గాన్ని అందరు అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెల్లోషిప్ ప్రతినిధులు కృపారావు, డేవిడ్‌రాజు, సురేంద్రబాబు, ఏసుదాసు పాల్గొన్నారు.

సాక్షి COLOURS

BUSINESS OFFER

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1459]

■ KHR గోల్డ్ (రిజిస్టర్డ్) :- మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. సంప్ర :- 70361 71223/ 0891-6444644 [V- 5608]

■ బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856318]

PLOT FOR SALE

■ VUDA PLOTS సిటీకి చేరువలో చక్కటి డెవలప్‌మెంట్స్‌తో LP నెం. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మకం. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 83414 12727, 77939 98333 [V- 8333]

LAND FOR SALE

■ కర్నూలు జిల్లా, ఓర్వకల్లు (మం.) శకునాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆనుకుని వున్న 7 ఎకరాల 4 సెంట్ల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి), సోలార్‌పవర్ ప్లాంట్‌కు, ఎయిర్‌పోర్ట్‌కు మధ్యలో 7 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి) అమ్మబడును. 77991 70419. [L-598116]

FLAT FOR SALE

■ DS-MAX, 2 BHK Ready to occupy Flats for Sale @ Rs. 25 lacs at Sheshadrinagar, Near Vepagunta Junction. Call: 99890-13957 / 70139-02831. [QA-9181]

■ AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్లు భూమి పూజ ఆఫర్ క్రింద కేవలం రూ.14,00,000/- మాత్ర మే. Cell : 81010 10168, 81010 10169 [G-48]



DRIVING SCHOOL



■ Ladies Two wheeler Driving School, 100% Guarantee Learning Experience Trainee Ph : 98661 44799, 89785 22289. [V-596776]

VEHICLES FOR SALE

■ 2011 Model Tata 407 SFC closed body 2014 Model Bolero A/C closed body. Cash transport vehicles for sale. Cont: 99080 04455, 98851 24582 [V- 596963]



■ ITI అడ్మిషన్లు జరుగుచున్నవి, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ శ్రీ స్వాతి వాసంతి ITI MVP Colony. Cont : 94915 86329, 94412 16268 [V- 680254]

HOME TUITIONS



■ FRANCIS HOME TUITIONS & Academy LKG - 12th (ICSE / CBSE/ SSC) Inter (MPC/ BiPC/ MEC), Neet / IIT / Eamcet,B.Tech, Spoken English / French.@ Asilmetta. ✆ 96423 88556. [V- 5912]

No Need EAMCET, NEET
Government of India మరియు MCI గుర్తింపు పొందిన కోర్సు
B.Sc., Community Health Science (Rural Doctor)
Duration : 3 yrs. + 1 yrs. Internship
96521 87798

PACS
Best Coaching for Group-IV
S.I,Constables,VRO/VRA, RRB
Experienced Faculty
@ Madhurawada
Near Kommadi Jn.
Admissions in Progress
Register Quickly
Cell : 7288941177, 9848797790.

ENGINEERING TUITIONS
(BE, B.Tech, Polytechnic, B.Sc, B.Com, MBA, AMIE)
SPOKEN ENGLISH / HINDI
Computers: C,C++, Java, AutoCad
OmegA
Dwarakanagar, VSP-16.
Ph: 9347046459

పారా మెడికల్ డైరెక్ట్ అడ్మిషన్లు
3Yrs.B.Sc(MLT) GNM &
2 Yrs MLT, MPHW, Othalmictech
అర్హత : 10th, ఇంటర్ | KGHలో ప్రాక్టికల్ ట్రైనింగ్
Scholorship for SC/ST/BC
A.P.Govt. నర్సింగ్ కౌన్సిల్, ఇంటర్ బోర్డులతో ఆమోదించబడినది. DDR కాలేజి
✆ 91001 33993/ 90594 18627 / 94410 58000

DANCE CLASSES



■ Western Kuchipudi 5-50 yrs. Male & Female. Joining by MIRACLE DANCE ACADEMY, Lawsonsbay Colony, Home coaching also. PH: 99664 85335. [V- 11821]

BUSINESS OPPORTUNITY
Start your Business without Investment. NRI's, VRS Bank Professionals Active & Retired Employees, Ex-Defence persons, House Wives. Invest your Time & Experience. Earn 1 Lakh & above P/M.
8886311169

BAKERS CASTLE
Requires the following young and energetic candidates
FRESHERS / EXPERIENCED
+ COUNTER SALES (M/F)
+ SERVICE (M/F)
Walk-in on 27th & 28th Aug' 2017
Time:-10.00am to 2.00pm. at:
Siripuram Towers, opp. HSBC, Siripuram, Visakhapatnam-02
Ph:87544 79082, 90000 08889



BUSINESS OFFER



■ కరెంటు బిల్లులు, ట్రైన్, బస్సు, ఫ్లైట్ రిజర్వేషన్స్, ఆల్ మొబైల్ రీఛార్జిలు, బ్యాంకింగ్ సర్వీసులు ఏరియావైజ్‌గా పాయింట్స్ ఇవ్వబడును. Ph: 73961 72222 [V- 603692]

SF SONIC & LUMINOUS BATTERY & INVERTERS
30% Exchange Offer
0% Down payment on Bajaj Card
TIRUMALA ENTERPRISES
Rly. New Colony, VSP. Ph: 0891-2523383

■ శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్: తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం॥ల వారంటీ కలదు. Ph: 81068 82011 [G-597397]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-167]

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

WEBSITE

■ Website @ 999/- only. Real Estate, E-commerce, Digital Marketing, SEO, Online promotions Etc. Contact: 91543 66677 [V- 596904]

PACKERS & MOVERS



■ Sri Siri Packers & Movers house hold all over India & local. H.O.: VSP 94901 31251, 98662 78567, B.O.: HYD 96664 81748, RJY 94937 11865. [V- 1163]

NSSA BANK LOANS
✆ 7842889687
8186864014
*Industries Development Loans
*Home Loans,
*Mortgage Loans
*Business Loans
*Site Purchase & Mortgage
1st Floor, Nr.Ramalayam, Dondaparthi Bazar Road, Vizag
LOWEST INTEREST RATES

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా
HOME/MORTGAGE/BUSINESS/PL LOANS
(మీ ఆస్తిపై) అతి తక్కువ వడ్డీకి
5 రోజులలో లోను ఇవ్వబడును
IBL HOME LOANS
✆ 9966622394

ఫోన్‌లో జ్యోతిషము

■ పుట్టిన తేది, సమయం లేకుండా జరిగినది, జగుగుతున్నది, జరగబోయేది ఖచ్చితముగా చెప్పబడును. మీగురించి, మీ కుటుంబము గురించి కూడా చెప్పబడును ✆ 82970 73429 [O-595449]

యాత్రలు



■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారదం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీలంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]

MACHINERY WANTED

■ మీ వద్ద వున్న హైడ్రాలిక్ మిషన్లు, (జంక్షన్ బాక్స్‌లు & మూతలు తయారు చేయు డై మిషన్లు) మరియు నీలిమందు డబ్బాలు తయారుచేయు Blow Modeling మిషన్లు కావలెను / కొనబడును. ✆ 78934 96762. [B-599243]

INVERTORS/ UPS

■ We deal with all types of Solar & Normal Inverters sales & Service. Sales price start from 9,000 to 50,000/- ✆ 99485 58663, 91828 40916 [V- 603677]

COMPUTER SERVICES



■ కేవలం 2 గంటల్లో కంప్యూటర్ రిపేర్ చేయబడును. మా వద్ద 2nd Hand Laptop & Computer అమ్మబడును / కొనబడును. PH: 98663 21992. [V- 2605]

■ ROYAL TECHNOLOGIES Desktop's, Laptop's and printer's service at your door step's and AMC's also. minimum charge 150. ✆ 85007 90409, 94918 88151 [V- 596959]

OLDAGE HOME



■ Seniors Citizen Home: వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరపి మరియు మీ ఇంటివద్దకే సేవలు. వైజాగ్. 96404 28395, 97047 13010. [V- 596760]

NPAV
PC, Laptop Tablet, Mobile
सुरक्षा
Ransomware Protection
www.npav.net
92.72.70.70.50
98.22.88.25.66

T.V. REPAIR



■ 80085 66874, VS ఎలక్ట్రానిక్స్: మీ TV రిపేరా? అదే రోజు మీ ఇంటి వద్దనే Ex.Engg చే అన్ని కంపెనీల TV, LCD, LED, వాషింగ్ మిషన్స్, A/c గం॥లో స్పాట్ రిపేరు. (25సం॥ల సంస్థ) చార్జ్ 40/- 5సం॥లు వారంటీ. [V- 680302]

TV,LCD,LED స్పాట్ రిపేరు
ఒక్క ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Engr.చే
All TV's, LCD, LED, Computers, AC, Fridge, వాషింగ్ మిషన్ గ్యారంటీగా రిపేరు చేయబడును
25 సం॥ అనుభవం గల సంస్థ. 3 yrs Warranty
* మీ పాత TVలు, LCD, LEDలు కొనబడును.
S.S.V.TV SERVICE CENTRE
92914 88856

PEST CONTROL



■ Hari Pest Control చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి సర్వీసు ఇవ్వబడును. PH: 90100 01239, 90002 53382. [V- 3507]



PLOT FOR SALE



■ విజయనగరం కలెక్టర్ ఆఫీసుకు 1/2 KM దూరంలో K.L.పురంలో 150 గ॥ సైట్ అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 98851 67078/94903 63850. [V-680252]

■ 1 రూపాయితో సొంత ఇంటి కల సాకారం హైవేకి సమీపంలో తగరపువలస, రఘు కాలేజి ఎదురుగా, ఉడా LP ప్లాట్స్ కలవు. Req : AGMs, GMs ✆ 89191 67577 [V-596917]

■ శ్రీ శాంతి లేఅవుట్ సవరవల్లిలో వెంకటేశ్వర స్వామి గుడి, ఫంక్షన్ హాల్, స్విమ్మింగ్‌పూల్‌తో ఉడా మరియు డిటిసిపి ప్లాటు కొరకు సంప్రదించండి ✆ 89850 60309, 94400 37589 [V- 596775]

■ భీమిలి, గొల్లలపాలెంలో ఇళ్ళ మధ్య 12 అడుగుల రోడ్డులో 217 గ॥ స్థలం అమ్మబడును. భీమిలి పరిసర ప్రాంతంలో స్థలాలు, ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా ✆ 92915 44754, 90599 34540 [V- 611680]

VUDA PLOTS FOR SALE
Bank Loan
15 Years Instalments
Near SIMHACHALAM and Main Road ATCHUTAPURAM
79958 81655

PLOTS FOR SALE
SMART CITY విశాఖలో తగరపువలస (NH Road Facing), భోగాపురం, ఆనందపురం, పద్మనాభం, కొత్తవలస, కోరాడ, సబ్బవరం ఏరియాల్లో 75% బ్యాంక్ లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్‌తో నూతనంగా ప్రారంభించిన వెంచర్లలో PLOTS అమ్మకానికి కలవు.
SPOT REGISTRATION
96404 29549

VUDA PLOTS FOR SALE
Near PENDURTHI Jn.,
And Gated community
Near EDUCATIONAL UNIVERSITIES
Bank Loan, 15 Years Installments
VENUGOPAL, Director(Marketing)
TERRACON PROJECTS
79951 06813

■ సింహాచలం, S.R.పురం, అడవివరం & పెందుర్తికి అతి దగ్గర్లో ఉడా L.P.No. ప్లాట్స్, L.R.S. ప్లాట్స్ & పంచాయతీ అప్రూవల్ ప్లాట్స్ కలవు. 70% బ్యాంక్ లోన్ కలదు. 79934 80748 [V- 680303]

■ మదుపరులకు శుభవార్త! వైజాగ్‌లో గేటెడ్ కమ్యూనిటీ LPతో భోగాపురం హైవే, తగరపువలస హైవే, ఆనందపురం-శొంఠ్యాం హైవే, సబ్బవరం హైవే, కొత్తవలస హైవే, అచ్యుతాపురం హైవే. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఫోన్ : 89784 445498 [V- 596931]

■ 138 sq yds S/F 31'x40' very Nr. to BRTS Road, Pendurthi & Kothavalasa Nr.Rly Station. vasanthavihar 2 BHK 2 Flats side by side 740 sft S/F for sale. Phone: 94251 32665, 87909 65157 [V- 596807]

■ 2 లక్షలకే వుడా ప్లాట్లు @ కొత్తవలస, 6 లక్షలకే వుడా ప్లాట్లు @ భోగాపురం గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్స్ @ సబ్బవరం & దువ్వాడ. ✆ 88852 87788 [V- 596774]

■ VUDA Plot 217 SqYds (30x65) West facing, 100Ft Road, Nr. Vepagunta to Simhachalam (Gosala) BRTS Road for sale. ✆ 98851 80930 [V- 5612]

■ విశాఖలో ఉడా ప్లాట్లు హైవేని ఆనుకొని పెందుర్తి, ఆనందపురం, భోగాపురం, పైడిభీమవరం, శ్రీకాకుళం & లంకెలపాలెం దగ్గర స్పాట్ రిజిస్ట్రేషన్/వాయిదాలలో & బ్యాంక్ లోన్‌తో అమ్మకం. శ్రీదివ్య : 99491 29054 [V-29054]

■ పెందుర్తి జం॥ నుండి 3 K.M. దూరంలో కొత్తవలస వెళ్ళే రోడ్డులో భాష్యం స్కూలు ప్రక్కన 200 గ॥, 400 గ॥ అమ్మకమునకు కలవు. గజం @ 10,000/- ✆ 98660 52773, 91829 48024. [V- 75]

■ ఫ్లాష్... ఫ్లాష్... 2 లక్షలకే 100 గ॥లు. అనకాపల్లికి 7 K.M. గంధవరం వద్ద 33', 25' రోడ్స్‌తో ల్యాండ్ కన్వర్షన్ ప్లాట్స్. * 6 లేన్స్ హైవేకి 3 K.M. కోడూరులో @ 2500 నో బార్గెన్. ✆ 70132 67963 [V- 1035]

■ స్మార్ట్‌సిటీ విశాఖలో బొద్దాం నందు టేకు మొక్కలతో కూడిన స్థలాలు అమ్మబడును. ఫ్రీ మెంటెనెన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 90639 41668 [V- 3875]

■ కొత్తవలస రైల్వేస్టేషన్‌కి అత్యంత సమీపంలో ఇల్లు కట్టుకొను వీలుగా వుడా ప్లాట్లు 5,20,000/- మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్ సౌకర్యం. ఫోన్ : 70363 22810 [V-907]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 99493 73454 [B-419]


■ బృందావన్ వ్యాలీ PHASE-1, L.P. No:73/2015 విజయనగరం మెడికల్ కాలేజ్ దగ్గర 36 ఎకరాలలో అధునిక వసతులతో అతి తక్కువ ధరలో ప్లాట్స్ కలవు. C:9985656368, 8500120861, 7285910047 [S- 615968]

■ అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

SITE FOR SALE

■ వెంకన్నపాలెం నుండి చౌడువాడ, కోటపాడు రూట్‌లో మెయిన్ రోడ్డు ప్రక్కన 30Feet రోడ్డు కలిగిన పంచాయితీ లేఅవుట్‌లో 200 గజాలు స్థలం అమ్మకొనకు కలదు. ✆ 73829 17157, 93468 15449 [V- 596773]

FLAT FOR SALE



■ వడ్లపూడి, డబల్ రోడ్, గాంధీ బొమ్మ దగ్గర గణేష్ ఎంక్లేవ్‌లో 1000 sft, E/F, 5th ఫ్లోర్, 5 సం. సీలింగ్ పుట్టి, ఫుల్ వుడ్ వర్క్, మార్బుల్ ఫ్లోరింగ్, మోడలర్ కిచెన్, సేఫ్టీ గ్రిల్స్, లిఫ్ట్, కార్ పార్కింగ్ మొదలగు అన్ని సదుపాయాలు కలిగిన దానిని అత్యవసర నిమిత్తమై అతి తక్కువ ధరకే అమ్మకం. ✆ 90632 09428 [V-680255]

■ NAD కొత్తరోడ్, విజేత సూపర్ మార్కెట్ వెనుక గ్రౌండ్ ఫ్లోర్, 900 sft, N/F, లిఫ్ట్, కార్ పార్కింగ్, 6 సం॥ గల దానిని అతి తక్కువకే అమ్మకం. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సం. ✆ 90632 09541 [V-680256]

■ 2BHK 1200 Sft, W/F, car park, Lift & Generator, Ready to Occupy. Nr. P.M.Palem Last Bus Stop, Bakkannapalem Road. As per Govt Rate. ✆ 77804 07718, 96663 66659 [V- 596946]

■ 3Bed Rooms Flat for sale. Very less price, fully furniture, Car Parking, East facing, 100% Vastu. ✆ 83095 29410, 94947 31094 [V- 611681]

■ 750 sft 2 BHK N/F 100% Vasthu very near to BRTS Road Baaji Junction. Phone : 98859 82935, 92466 66748 [V- 596806]

■ 2BR/ 3BR Flats Individual House అమ్మకమునకు కలవు. 100% లోన్ సదుపాయం. Contact: 97036 06588 [V- 603682]

■ Ready to occupy 2BHK Deluxe Flats 985 Sft W/F, 1015Sft N, W/F, 1045 Sft E/f. with intercom, CC Cams, Sh uittle court, OTIS lifts for sale. Nr. : NH-5, Chandrmpalem, Madhurawada. ph : 99590 21055, 99590 21056 [V-341]

HOME LOAN MELA
New Flat + New Car = 25 Laks
Gajuwaka, Kanithi Road
97034 00045 / 39

Deluxe Flats for Sale
1850 sft 3 BHK Deluxe Flats north & south facing at Sirugudinagar, YENDADA Petrol bunk. contact :
9848194252, 8309867183 9550255999

FOR SALE
1855 sft. 2nd floor
Rama talkies main road with full interiors OFFICE SPACE Suitable for Institutions, Office, Ready to move in.
Contact:
96666 69871

■ Yamini Constns: 2BHK (1000 & 1050 Sft) Deluxe Flats East & West facing, Nr. Saradapeetam, Chinamusidiwada. ✆ 98663 75044, 95158 96199 [V- 3271]

■ 980, 1100, 1125, 1145, 1165 Deluxe Flats ready to occupy at Reg. Office backside at Chinamudhidiwada. Contact : 8142611234, 95053 04444. [V- 73]

■ 980 sft 2 Bed Room Delux Flat @20 lakhs ready to occupy opp petrol bunk road papayyarajupalem, sujatha nagar. Ph : 8142611234, 95053 04444. [V- 73]

■ 1195, 1215, 1245, 1275, Deluxe Flats 2 B/R U/C Near sivalayam Main Road, Sujata Nagar. Contact : 8142611234, 95053 04444. [V- 73]

■ 1145, 1160, 1180, 1405, 1430, 2,3 B/R Flats ready to occupy Opp. Petrol Bunk road, Papayyaraju palem, Sujathanagar. Ph : 8142611234, 95053 04444. [V- 73]

■ New Car + New Flat = 25 Lakhs in Home Loan Mela @ Kanithi Road, Gajuwaka 100% Bank Loan contact : 97034 00045 [V-364]


■ 1375 sq.ft. 2 BHK, North East Entrance, SF 2i Flat for sale. at 'Anand Castle', Bakkannapalem, Madhurawada, cont : 98481 73075, 98665 22885 [V-687]

■ 2BHK Flats (1200 Sft each) construction to start at Jaggu Jn., 100 feet road, Gajuwaka. ✆ 91215 37335 [V- 362]

■ Madhurawada Midhilapuri Vuda Colony, IT Hub, Gated Community Project in Flats for Sale @ 30 Lakhs with car parking @ 83417 75553/98488 05320 [V-76]

■ 2 BHK South facing flat for resale in Rly New colony, vizag. No car parking.36L, 9036099093. [ONLINE-4977]

HOUSE FOR SALE



■ 3 BHK 2600 Sft. Deluxe Duplex Houses for Sale with Car Parking (VUDA) at Chinamushidiwada, Cont : 98482 15235 / 0891-2558326 [V-596883]

■ సింహాచలం,SR పురం, అక్కిరెడ్డిపాలెం, పెందుర్తి, కొత్తవలసలో ఇల్లు, ఫ్లాట్స్, 17 లక్షలు నుండి 1.5 కోట్లు. ఉడా, పంచాయితీ స్థలాలు 2,500/- నుండి 50 వేలు గజం. అమ్మా॥ కొనా॥ 89858 96889, 98852 11918 (లోన్ సదుపాయం) [V- 611679]

■ చినముషిడివాడలో ఉడా 112 చ॥గ॥ డూప్లెక్స్ మరియు ఇండిపెండెంట్ ఇల్లు సూపర్ డీలక్స్ వర్క్స్‌తో అమ్మకం. సంప్ర : 95536 58888 [V- 3508]

■ 90, 125, 130, 167 Deluxe Duplex Indp. Houses Ready to occupy, Opp. petrol Bunk Road Papayya rajupalem, Sujatha nagar, Ph : 8142611234, 95053 04444. [V- 74]

■ 120, 130, 145, 160 Deluxe Individul Houses under Construction Near Main Road Mahathi School, Purushothampuram Ph : 8142611234, 95053 04444. [V- 74]

■ 100, 135, 150, 167 Deluxe Duplex Houses Indv. Houses Ready to occupay at saradapitam, Chinnamusidiwada. Ph : 8142611234, 95053 04444. [V- 74]

■ సింహాచలం, SR పురం, శ్రీ మిత్ర టౌన్‌షిప్‌లో 90 గజాల E/F ఇళ్ళు అమ్మకానికి కలదు. ఫోన్ : 97035 59964, 81213 49873 [V- 3505]

■ 2nd Flr. Sale for Comml/Resi., 2200 sft (72 sq.yds share of site Regd.) under construction at waltair Phone : 76608 85963 [V- 361]

■ పెందుర్తి LIC కాలనీలో W/F 166 చ॥గ॥లో 30Ft రోడ్‌తో 2B/R డీలక్స్ ఇల్లు అమ్మకొనకు కలదు. రెడీటు ఆక్యుపై. లోన్ సౌకర్యం కలదు. ✆ 99669 90080 [V- 013]

COMMERCIAL BUILDING FOR SALE

■ 70 Sq.Yrds G+2 Floors Commercial Complex at NAD Kotha Road Jn., Beside Sarvani Sweets. ✆ 87902 97608, 91601 24665 [V- 596766]

COMPLEX FOR SALE

■ Commercial Complex for sale at Kancharapalem Main Road. For details Contact: 98481 99386 [V- 603694]

LEASE/RENT

■ స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్ ప్రక్కన దేశపాత్రునిపాలెంలో 6000 Sft N/F & 200 Sft ఖాళీ స్థలం స్కూల్స్/ కాలేజీలు/ హాస్టల్స్/ హస్పిటల్/ బ్యాంక్స్ కొరకు లీజుకు లేదా అమ్మబడును. ✆ 90326 44145, 77939 87165 [V- 596897]

LEASE / RENT
20,000 Sft (G+3 Floors) Building. Suitable for Schools / Colleges / Banks / Offices @ GOPALAPATNAM MAIN ROAD, VIZAG
9848366897 9866696999

TO-LET COMMERCIAL
Brand New Building
3 Floors of 1300 Sft each.
Lift available. Suitable for Office, Guest House or Lodge. Prime Location @ JAGADAMBA Jn.,
89787 82255

Tolet
2 BHK 1st floor-new portion & G.Floor 1 portion, E facing Muncipal & Bore water. at Balayasastry Layout, Seethammadhara. contact:
9849317162, 8790178249

TO-LET

■ 3BHK Flat for Rent in Vizag Towers. Flat No. 303 at Opp Hotel Meghalaya, Waltair uplands. ✆ 98499 41179, 73964 41199 [V- 680301]

■ 1400 Sft 2nd Floor Office and Commercial purpose, NH-5, Beside CMR Central. ✆ 99493 34452, 77026 77799 [V- 596818]

■ 2/3 Bed Rooms Flat & Single room with attached bath room, Near Seethammadhara. ✆ 94949 29034, 93931 03485 [V- 596771]

■ A Fully Furnished 2 BHK Flat with woodwork light/fan fittings. Rent : 10,000 & Additional charges - maintance, water, Electricity. S6 Samrat Enclave opp : Centuri Club, Maharanipeta. Cell : 96771 97896/70322 07470 [V-680251]

■ 3 BHK Flat, 2 Halls, 24hrs water, car parking. D.No.6-127, రవీంద్రనగర్ లాస్ట్‌బస్‌స్టాప్, 5వ వీధి, విశాఖ-40, ✆ 94405 36695, 0891-2531982. [V- 611569]

■ Commercial space Ground Floor 4360 sft (2335+2025) for Banks/Offices/ Godown at Yandada. NH-5 Facing Nr. Petrol Bunk. Ph : 92909 51370 [V-596928]

■ 3BHK Indp. House 2nd floor 1750 Sft E/F wood work for Office/ Commercial/ Residency, Main Road, Visalakshinagar. ✆ 94904 30476 [V- 5615]

WANTED SHOP

■ Wanted 350 Sft shop opposite Beach Road, Vizag. ✆ 99590 94720 [V- 2043]

Individual House Tolet
at Adarshnagar, nr. H.B. Colony Seethammadhara. 2 BHK 1000sft 2 portions Ground & 1st floor, E / F, 24 hrs. Water, Carparking, 2 Raods Corner Building
79892 54316

Individual Duplex House - TOLET
2 BHK all amenities AT RAMANAGAR, near Ramalayam, beside GVMC, RTC complex. contact :
85209 16623



■ ఏ బాదరబంది లేని వంట తెలిసిన ఆడ వంట మనిషి 18-45 సం॥లోపు ఇంట్లో ఉండి వంట చేయుటకు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. వైజాగ్: 99084 22445 [V- 596918]

■ టెలికాలర్స్ కావలెను. గాజువాకలో ప్రముఖ సంస్థకు టెలికాలింగ్‌లో మంచి అనుభవం ఉన్న వారు అర్జెంట్‌గా కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ 8,000/-, టైమింగ్స్ 10 to 6 ✆ 90632 09518 [V-680257]

■ Biology, Maths, Telugu, Social, Hindi, English 1st to 10th Class (Female Staff only) Sree Ramlakshman High School, L.B.Colony. ✆ 88972 02494, 81060 87082 [V- 611570]

■ Wanted for New Branch : GM'S, AGM'S, Telecallers, Receptionists, Office Boy. contact Urgent. Peram Group. Ph:96666 30507/92473 05727 [V- 596949]

■ బీచ్ రోడ్ నందు గెస్ట్‌హౌస్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన రిసెప్షనిస్ట్ & వంట మనిషి & రూమ్‌బాయ్ కావలెను. సంప్రదించండి : 94410 34153 [V-596947]

■ స్వీట్ షాపులో హౌస్ కీపింగ్ పని చేయటానికి మగవాళ్ళు కావలెను. జీతం : 7,000/- సంప్రదించండి. 79958 81696, 0891-6444699 [V-596943]

■ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్స్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివిన అమ్మాయిలు కావలెను. SVL బ్యాంక్ లోన్స్. Ph: 93931 12203 [V- 603681]

■ మా దగ్గర పర్మినెంట్‌గా పని చేయుటకు బాధ్యతగల బ్యాడ్జి కలిగిన 30 నుండి 40 సం॥ వయస్సున్న డ్రైవర్ కావలెను. సంప్ర: 85004 91160 [V- 596884]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (విశాఖపట్నంలో) ముసలి వారికి సేవ చేయుటకు (M/F) కావలెను. వయస్సు 20-50 సం॥. భోజనం, వసతి, మంచి జీతం. ✆ 99514 81122, 99514 91122 [V- 596902]

WANTED TDR
Direct Parties Only
9246622982

BUSINESS OFFER + JOBS
నిరుద్యోగులు, ఉద్యోగులు, గృహిణులు, చిరువ్యాపారులు మీ పనులకు ఆటంకం లేకుండా ప్రతినెలా ₹ 25,000లు సంపాదించాలనుకునే ప్రతి ఒక్కరికి గొప్ప అవకాశం.
81434 27717

■ మీలోన దాగి వున్న ఆర్థిక అసంతృప్తికి సరియైన పరిష్కారం 'మిమ్ములను మీరు గౌరవించుకొనే విధంగా మలచుకొనే మహత్తర అవకాశం. CH. ARAVINDA DEVI (M.A.) Ph : 80081 16674, 81065 97598 [V- 596925]

■ SVL బ్యాంక్ లోన్స్‌లో పనిచేయుటకు 7th to 10th చదివిన అమ్మాయిలు/ అబ్బాయిలు కావలెను. Ph: 93911 55588 [V- 603680]

■ Wanted Telugu Teachers (8th to 10th) with 2+ years Experience. * N.T. School, Akkayyapalem, near Maharani Parlour. ✆ 99590 94720 [V- 2043]

■ Unlimited Income, No Field work. Suitable for Retd, House wifes & Part Timers. Age : 30 & above with good Public Relations. Ph : 98661 50630 [V- 1460]

■ ఆఫీస్‌నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మరియు సిస్టమ్ ఆపరేటర్ కావలెను. మంచి జీతం. ఇన్సెంటివ్స్ కలవు. Ph : 98493 65999 [V- 3509]

■ ఆడ పనిమనిషి ఇంట్లో పనులు చేయుటకు వయస్సు : 35 సం॥లోపు వారు కావలెను. ఊర్వశి జం॥ కంచరపాలెం. రూమ్ సౌకర్యం కలదు. రాను పోను వారు కూడా సంప్ర॥ 94400 43100. [V- 3510]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగుళూరు లో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్ల ల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



ప్రస్తుతం దేశవ్యాప్తంగా మనిషికి ప్రాణం ఉన్నా లేకపోయినా.. ముఖ్యంగా ఉండాల్సింది.. ఆధార్!! . మొన్నామధ్య హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం ఆధార్ లేనిదే... మరణ ధ్రువీకరణ పత్రం ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఇంతలా మనకు తెలియకుండానే మనతో పెనవేసుకుపోయిన ఆధార్ కార్డుపై అనేక కేసులు దేశవ్యాప్తంగా ఫైలయ్యాయి. దీనిలో ఇచ్చే అనేక విషయాలు మన వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తాయని ముఖ్యంగా మన వ్యక్తిగత స్వేచ్ఛ జీవించే హక్కు అయిన ఆర్టికల్ 21ను ఈ విధానం తోసిపుచ్చుతుందని సామాజిక ఉద్యమకారులు ఎప్పటి నుంచో మొత్తుకుంటున్నారు. అయినా కూడా ప్రభుత్వం పట్టించుకోలేదు. దీనిపై పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. దీనిని పరిశీలించిన సుప్రీం వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనంటూ తీర్పు చెప్పింది. వ్యక్తిగత గోప్యత కూడా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(జీవించే హక్కు) కిందకు వస్తుందని చెప్పింది. ఈ నేపథ్యంలో సుప్రీం తీర్పుపై నగరవాసుల మనోగతమే ఈ కథనం..

సాక్షి విశాఖ సిటీ Weekend SUNDAY 27 August 2017 10-11 Life Style

ప్రభుత్వ వ్యవహారంతో ప్రైవేటు కూడా..

ప్రభుత్వం అన్నింటికీ ఆధార్ తప్పనిసరి చెయ్యడంతో.. ప్రైవేటు కంపెనీలు సైతం.. ఇదే వ్యవహార శైలిని అనుసరిస్తున్నాయి. సిమ్ కార్డులకు ఆధార్ తప్పనిసరి చేసేశాయి. కొన్ని ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు సైతం ఆధార్ కార్డు నంబర్ జారీ చెయ్యకుంటే రుణాలు మంజూరు చెయ్యడం లేదు. ప్రైవేటు స్కూల్స్ సైతం ఆధార్ కార్డు నంబర్‌ను జారీ చెయ్యాలని కోరుతున్నాయి. మరికొన్ని చోట్ల చిన్న వస్తువు కొంటున్నా ఆధార్ నంబర్ అడుగుతున్నారంటే.. వ్యక్తిగత భద్రతకు ఎలా తిలోదకాలిస్తున్నారో అర్థమవుతోంది. ఆధార్ సమాచారం కొన్ని ప్రైవేట్ సంస్థల చేతికి వెళ్లడం, వాణిజ్య అవసరాలకు ఆ సమాచారాన్ని అవి వాడుకునే అవకాశం ఉండటం పెద్ద ఎత్తున విమర్శలకు తావిచ్చింది.



ఆధారం.. అవసరమా..?

దేశంలో ఎక్కడైనా గుర్తింపు కార్డు అంటే రేషన్ కార్డు లేదంటే.. ఓటరు కార్డు. ఆ తర్వాత.. ఇన్‌కం ట్యాక్స్ జారీ చేసిన పాన్ కార్డు మాత్రమే గుర్తింపు కార్డులుగా ఉండేవి. ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. ప్రభుత్వాలు జారీ చేసిన ఈకార్డులన్నీ.. గుర్తింపు కార్డులకు పనికిరావన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కేవలం ఆధార్ కార్డు ఉంటే చాలనే నిర్ణయానికి వచ్చే పరిస్థితి ఏర్పడింది. ప్రతి అవసరానికి ఆధార్ తప్పనిసరి చెయ్యడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితి ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే అంశంగా మారింది. వ్యక్తిగత సమాచారం చేతులు మారే ప్రమాదం ఏర్పడింది. ఇవే ఈ అనుసంధానానికి ప్రధాన అభ్యంతరాలుగా మారాయి. కొన్ని వర్గాల్లో దీనిపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైంది. ఆధార్ అమలు తీరుని ప్రశ్నిస్తూ.. న్యాయస్థానాన్ని ఆశ్రయించడం.. ఇది రైట్ టూ ప్రైవసీకి భంగం కల్గించడమేనని సుప్రీం తీర్పునివ్వడం చకచకా జరిగిపోయాయి.

వ్యక్తిగత గోప్యత లేకపోతే.. వ్యక్తుల గౌరవం, సమానత్వం, స్వేచ్ఛ వంటివి హరించుకుపోతాయి



- సుప్రీంకోర్టు

సాయికృష్ణ.. లోన్ పై ఫోన్ కొనేందుకు సెల్‌ఫోన్ దుకాణానికి వెళ్లాడు. గతంలో మాదిరిగానే ఐడీ ప్రూఫ్,బ్యాంక్ ప్రూఫ్ కింద ఓటర్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌పుస్తకం జిరాక్స్ కాపీలతో పాటు చెల్లని చెక్కు అందించాడు. ఇవన్నీ చూసిన దుకాణదారుడు ఆధార్ కార్డ్ కావాలన్నాడు. లేదని చెప్పడంతో ఫోన్ ఈఎంఐ కింద ఇవ్వమన్నారు. ఇవన్నీ ప్రభుత్వం జారీ చేసినవే కదా.. అవెందుకు చెల్లవని దుకాణదారులతో సాయికృష్ణ వాగ్వాదానికి దిగాడు..

రామ్ ప్రసాద్.. సిమ్ కార్డు కొనేందుకు రోడ్డు పక్కన టెంట్ వేసిన దగ్గర తన ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చి ఓ కంపెనీ సిమ్ కార్డు తీసుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత.. రామ్‌ప్రసాద్.. తన తండ్రి కోసం అదే కంపెనీకి చెందిన మరో సిమ్ కొనేందుకు వెళ్తే.. ఇప్పటికే.. మీరు ఆధార్ సమర్పించి ఇదే కంపెనీకి చెందిన 4 సిమ్‌కార్డులు తీసుకున్నారని చెప్పడంతో అవాక్కయ్యాడు. తాను ఒకే ఒక్కసారి సిమ్ తీసుకున్నానని డేట్‌తో సహా చెబితే.. ఆ తర్వాత మరో 3 సిమ్‌లు ఇదే ఆధార్ కార్డుతో తీసుకున్నారని చెప్పడంతో విస్తుపోయాడు.


ఇది సాయికృష్ణ, రామ్ ప్రసాద్ సమస్య కాదు. నగరంలో కాదు దేశవ్యాప్తంగా సామాన్యుడికి ప్రతి రోజూ ఇలాంటి సంఘటనలు ఎదురవుతున్నాయి. అన్ని సంక్షేమ పథకాలకూ ఆధార్ అనుసంధానం చేసిన ప్రభుత్వాలు.. ఆ సమాచారానికి మాత్రం భద్రత కల్పించడంలేదనేది చాలా సార్లు జరిగిన ఘటనలు సజీవ సాక్ష్యాలుగానే చెబుతున్నాయి. - విశాఖసిటీ

ఆధునిక యుగంలో అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక అమలు చెయ్యడం మంచి జరిగే అంశమైనా.. ఆ ప్రణాళికలో ఎలాంటి లోపాలు లేకుండా చూడటమూ అంతే ముఖ్యం. ఈ విషయాల్ని గమనించలేని ప్రభుత్వం.. వ్యక్తిగత గోప్యత అంశంపై అత్యున్నత ధర్మాసనంతో మొట్టికాయలు తినింది. రైట్ టూ ప్రైవసీ అనేది రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కేననీ.. వ్యక్తుల గౌరవ ప్రద జీవితానికి ఈ హక్కు తప్పనిసరని తేల్చి చెప్పింది. వ్యక్తిగత గోప్యత లేకపోతే.. వ్యక్తుల గౌరవం, సమానత్వం, స్వేచ్ఛ వంటివి హరించుకుపోతాయని సుప్రీం స్పష్టం చేసింది. సుప్రీం తీర్పుతో అందరి దృష్టి ఆధార్ కార్డుపై పడింది.

అసలు సమస్య ఇక్కడే..

చాలా రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను తప్పనిసరి చేస్తున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధన విధించాయి. దీంతో పాన్ కార్డు, రేషన్ కార్డు, వంటగ్యాస్ సబ్సిడి, ఉపాధిహామీ పథకం, ఉపకార వేతనాలు, పింఛను, వాహన రిజిస్ట్రేషన్.. ఇలా ఏది తీసుకోవాలన్నా.. ఆధార్ నంబర్‌ను జతపరచాల్సిందే. కేవలం లబ్ధిదారులు కాకుండా.. అక్రమంగా ఈ పథకాల్ని కొందరు స్వార్థపరుల చేతికి అందుతున్నాయనేది ప్రభుత్వాల వాదన. దీని వల్ల కొంత లాభం ఉన్నప్పటికీ.. ప్రభుత్వాలు ఈ వివరాలు భద్రపరిచే అంశంలో మాత్రం విఫలమయ్యాయనే చెప్పొచ్చు. ఆధార్ సమాచారానికి భద్రత కల్పించేందుకు తీసుకోవాల్సిన పటిష్టచర్యలు శూన్యమనే చెప్పొచ్చు.

ఆధార్ సహా, పాన్, రేషన్.. ఇలా కావాల్సిన కార్డుల జిరాక్స్ కాపీలను సదరు ప్రభుత్వ కార్యాలయాల్లో అందించిన తర్వాత.. ఆప్రక్రియ పూర్తి కాగానే.. ఈ జిరాక్స్ కాపీలను భద్రపరచడం లేదు. పాతకాగితాలకు అమ్ముకోవడం.. ఇలా వ్యవహరిస్తుండటం వల్ల.. వ్యక్తుల వివరాల గోప్యతకు భంగం కలుగుతోంది.




వ్యక్తిగతం సొంతం

అమెరికా నిఘా సంస్థ చేతిలో ఆధార్ డేటాబేస్!

వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు అంటూ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పును వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో అనేక కేంద్ర పథకాలకు ఆధార్‌ను తప్పనిసరి చేయడంపై సందిగ్ధత నెలకొంది. అయితే ఆధార్ డేటా సురక్షితమేనని ప్రభుత్వం చెప్పుకుంటూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఆధార్ డేటాబేస్‌ను అమెరికా నిఘా సంస్థ తెలుసుకునే అవకాశం ఉందని వికీలీక్స్ తాజాగా సంచలన ప్రకటన చేసింది. దీంతో అందరూ అనుమానపడుతున్నట్టే మన వ్యక్తిగత వివరాలకు భద్రత లేకుండా పోయింది.

- రైట్ టు ప్రైవసీపై సుప్రీం చారిత్రక తీర్పు
- హర్షించిన నగరవాసులు



సర్వోన్నత న్యాయస్థానం సరైన తీర్పునిచ్చింది

వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కని దేశ సర్వోత్తమ న్యాయస్థానం తీర్పు ఇవ్వడం ఒక విధంగా సరైన నిర్ణయమే. టెక్నాలజీ అతి వేగంగా విస్తరిస్తున్న ఈరోజుల్లో ఎవరికి ఏ సమాచారం ఇవ్వాలన్నా భయం వేస్తుంది. మనమిచ్చే సమాచారానికి సరైన రక్షణ ఉండదనే అనుమానం ప్రతి ఒక్కరిలోనూ కలుగుతోంది. కానీ ఈతీర్పును ప్రజలు ఒక కోణంలో చూడకూడదు. ప్రజలకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఆధార్ కార్డుతో జత పరచాలని ప్రభుత్వం అనుకోకూడదు. మన రక్షణ వ్యవస్థకు ముఖ్యంగా టెర్రరిజం వంటి సునిశిత అంశాలను కట్టడి వేయడంలో, పన్ను ఎగవేతను నియంత్రించడంలో ఆధార్ వంటి గుర్తింపు కార్డు ఎంత అనువైందో మనం గ్రహించాలి. వ్యక్తిగత స్వేచ్ఛను, సమాచార భద్రతను కాపాడుతూ ప్రజల వద్ద నుంచి సేకరించిన సమాచారం పటిష్టపరచడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా గుర్తెరగాలి.

–డా. కెఎస్ఆర్ మూర్తి, ఏపీ ఫెడరేషన్‌ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్



వ్యక్తి భద్రత పెరుగుతుంది

సుప్రీం ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చిన తీర్పు ఇది. దీనిలో అనేక అంశాలు మిళితమై ఉన్నాయి. లోతుగా దీనిని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. వ్యక్తి భద్రత పెరుగుతుంది. వ్యక్తికి సంబంధించిన అన్ని వ్యవహారాలు దీని పరిధిలోనికి వస్తాయి. మనం చేసే నిర్ణయాలు సమాజ సామర్థ్యాలకు అనుగుణంగా ఉండాలి. జాతీయ భద్రత, వ్యక్తి భద్రత రెండు ప్రధానమే. వ్యక్తి స్వేచ్ఛకు అవసరమైన అన్ని హక్కులు దీనిలో మనకు దర్శనమిస్తాయి. చారిత్రాత్మకమైన తీర్పుగా ఇది నిలుస్తుంది. వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కుగా భావించడం సామాన్యుడి చేతికి బ్రహ్మాస్త్రం వంటిదే.

–ఆచార్య డి.సూర్యప్రకాశరావు, అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్





వ్యక్తి భద్రత, గోప్యత ఉండాలి..

వ్యక్తికి సంబంధించిన సమాచారంలో గోప్యత ఉండాలి. వ్యక్తికి ప్రమాదం జరగకుండా జాగ్రత్త వహించాలి. దేశ ప్రజల సమాచారం ప్రభుత్వం వద్ద ఉండటం మంచిదే. అదే సమయంలో ఈ సమాచారం ఇతరుల చేతికి చేరితే వ్యక్తి భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆహ్వానించతగినదే. అధికారిక సమాచారంలో గోప్యత పాటించాలని ఇప్పటికే ఉంది. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమాజంలో ప్రజల వ్యక్తిగత సమాచారానికి సైతం తగిన భద్రత కల్పించాలి. దీనికి అవసరమైన వ్యవస్థను ముందుగా అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో సార్వభౌమాధికారనికే ముప్పువాటిల్లే ప్రమాదం ఉంది. రాజకీయ, వ్యక్తిగత లబ్ధికోసం పౌరుల సమాచారం దుర్వినియోగం చేయడం తగదు. ఇటువంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని తగిన విధంగా పనిచేసే వ్యవస్థను తీర్చిదిద్దాలి. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజలకు బలాన్ని ఇస్తుంది.

– ఆచార్య వై.సత్యనారాయణ, అంబేద్కర్ న్యాయ కళాశాల, ఏయూ



- ఏయూక్యాంపస్ (విశాఖపట్నం)

పరిమితులకు లోబడి ఉంచాలి

కొన్ని నిర్దిష్ట నియమావళితో కూడిన గోప్యత ఉంచాలి. వ్యక్తికి సంబంధించినది, సమాజానికి సంబంధించిన అనే అంశాలు ఉంటాయి. ప్రత్యేక సందర్భాలలో వ్యక్తిగత సమాచారాన్ని సైతం పరిశీలించాల్సిన అవసరం ఏర్పడుతోంది. సమాజంలో, ప్రభుత్వ రంగంలో ఉండే వ్యక్తులకు సంబంధించిన అంశాలు పూర్తిగా పారదర్శకంగా సాగాలి. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు సంబంధించిన సమాచారం ఆర్‌టీఐలో సైతం అడగడం జరుగుతోంది. ఇటువంటి సమయంలో వ్యక్తిగత సమాచారంపై ఒక నిర్దిష్టంగా నిర్వచనం ఇవ్వాలి. నేడు అనేక ప్రభుత్వ పథకాల అమలులో వ్యక్తి సమాచారం అవసరం అవుతోంది. ముందుగా వ్యక్తిగత సమాచారం అటే ఏమిటి అనేది నిర్వచించుకుని, వ్యక్తి భద్రతకు భంగం కలగకుండా కొన్ని పరిమితులు విధించాలి. తదనుగుణంగా సమాచారాన్ని వినియోగించాలి. సమాజంలో అనేక హక్కులు దుర్వినియోగమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

– ఆచార్య పి.విశ్వనాథం, వాణిజ్య నిర్వహణ విభాగం, ఏయూ



జిల్లాలో ఆధార్ మంజూరు **99 %**

ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం **71 %**



జిల్లాలో చాలా వరకు అనుసంధానం

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ అనుసంధానించే ప్రక్రియలో తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 98 శాతం మందికి ఆధార్ కార్డులు జారీ చేశారు. ఇక జిల్లా విషయానికి వస్తే. 99.1 శాతం మంది ఆధార్ కార్డులు మంజూరు చేసినట్లు యూఐడీఏఐ తెలిపింది. విశాఖ రూరల్‌లో 2,24,789 మంది, అర్బన్‌లో 9,80,526 మంది ఆధార్ కార్డు పొందగా.. జిల్లాలో మొత్తం 44,16,304 మందికి ఆధార్ కార్డులు మంజూరయ్యాయి. ఇందులో ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం 71 శాతం మంది చేసుకున్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో ఆధార్ అనుసంధానం 42.64 శాతం మంది, పాన్ కార్డుతో 48 శాతం మంది పింఛను, రేషన్ కార్డులతో 100 శాతం మంది ఆధార్ అనుసంధానం చేసుకున్నారు.

అమెరికా నిఘా వర్గాల్లో మన ఆధార్ వివరాలు... ఆందోళన రేపుతున్న వికీలీక్స్

పోరాటాలతోనే ప్రభుత్వ సంస్థల రక్షణ

- మోదీ, బాబులకు ప్రైవేటుపైనే ప్రేమ
- రైల్వే, రక్షణ, ఓడరేవుల భూములను కారుచౌకగా కట్టబెట్టే పన్నాగం
- సీపీఎం నేత బీవీ రాఘవులు ధ్వజం
- 'సేవ్ పబ్లిక్ సెక్టార్.. సేవ్ విశాఖ పేరుతో ' భారీ ర్యాలీ, బహిరంగ సభ



వేదికపై అభివాదం చేస్తున్న సీపీఎం నాయకులు రాఘవులు, నర్సింగరావు, గంగారావు తదితరులు

ద్వారకానగర్ (విశాఖ దక్షిణం):

ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను ప్రైవేటుకు కట్టబెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్సాహం చూపుతున్నాయని, ఇందులో భాగంగా విశాఖలో కూడా అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు పూనుకున్నాయని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు ధ్వజమెత్తారు. విశాఖకు రైల్వేజోన్ ఇవ్వకపోగా రైల్వేస్టేషన్‌ను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. 'సేవ్ పబ్లిక్ సెక్టార్.. సేవ్ విశాఖ పేరుతో ' రైల్వేస్టేషన్ నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు సీపీఎం ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన బహిరంగ సభలో రాఘవులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించేందుకు పోరాటాలే శరణ్యమని పేర్కొన్నారు. ఒకప్పుడు కుగ్రామంగా ఉన్న విశాఖ నేడు మహానగరంగా మారడానికి స్టీల్‌ప్లాంట్, ఓడరేవు, (పోర్టు), భెల్, రైల్వే, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ వంటి సంస్థలే కారణమని గుర్తుచేశారు. అయితే ప్రభుత్వ రంగాన్ని విధ్వంసం చేసేందుకు ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఏకమయ్యారని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టడానికి, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ధారాదత్తం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజాపోరాటాలతోనే వీటిని అడ్డుకోవాలని పిలుపిచ్చారు. విశాఖతో సహా దేశంలో 42 ప్రధాన రైల్వేస్టేషన్లను ప్రైవేటుకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేశారని, రైల్వేస్టేషన్ల ఆధునీకరణ పేరుతో చుట్టూ ఉండే భూములు, ఆస్తులను అమ్మేస్తున్నారని ఆరోపించారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను ఇప్పటికే కొన్ని ప్రైవేట్‌పరం చేశారని, మరికొన్ని మూసివేశారని చెప్పారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో కార్మికులు పనిచేయడం లేదనే దుష్ప్రచారాన్ని ప్రభుత్వ అనుకూల మీడియాతో చేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్టీల్‌ప్లాంట్లు, హెచ్‌పీసీఎల్, ఇన్సూరెన్స్ వంటి రంగాలు ఎంతో ప్రగతి సాధించాయంటే కార్మికులు కృషి కారణం కాదా అని ప్రశ్నించారు. సత్యం జంక్షన్ వద్ద టెక్ మహేంద్ర ఐటీ సంస్థలు నెలకొల్పి ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేదని విమర్శించారు. సీపీఎం నగర కార్యదర్శి డాక్టర్ గంగారావు మాట్లాడుతూ విశాఖ నగరంలో అభివృద్ధి పేరిట అధికంగా పన్నుల భారం మోపుతున్నారన్నారు. విశాఖలో భెల్, హెచ్‌పీసీఎల్, మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ (ఎంఈఎస్) ఎన్ఏడీ, నేవల్ డాక్‌యార్డు, డీఆర్‌డీవో, రైల్వే వంటి సంస్థల్లో లక్షా 10 వేల మంది వరకు పర్మినెంట్ ఉద్యోగులు, వేలాది మంది కాంట్రాక్టు ఉద్యోగులు, ఇంకో 60 వేల మంది పదవీవిరమణ చేసిన వారు ఉన్నారని, వీటిపై ఆధారపడి లక్షాలాది మంది జనం జీవిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ విధానాలతో ఇలాంటి సంస్థల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనంతరం బహిరంగ సభ వేదికపై పలు సాంస్కృతిక కార్యక్రమాలను కళాకారులు ప్రదర్శించారు. సీపీఎం నగర నాయకులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎం.జగ్గునాయుడు, పి.జగన్, పి.ప్రభావతి. పి.కోటేశ్వరరావు, కె.ఎన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు



కళాకారుల విన్నూత నిరసన

సాగరతీరంలో డాగ్ వాక్


వాక్‌లో పాల్గొన్న శునకాలు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): డాగ్స్ డే సందర్భంగా శనివారం బీచ్‌లో నిర్వహించిన డాగ్ వాక్ ఆకట్టుకుంది. నగరంలో ఉన్న పెంపుడు శునకాలతో యజమానులు వాక్ నిర్వహించారు. ఈ వాక్ ఆర్కేబీచ్ నుంచి వైఎంసీఏ వరకు సాగింది. ఈ సందర్భంగా డాగ్స్ ట్రైనర్ అరవింద్ మాట్లాడుతూ జాతి శునకాలను పెంచుకోవటంలో నగరవాసులు ఉత్సాహం చూపిస్తున్నా వాటికి శిక్షణ మాత్రం ఇవ్వటం లేదని తెలిపారు. ఈ వాక్‌లో పలు జాతులకు చెందిన డాగ్స్ పాల్గొన్నాయి.

విద్యార్థులకు ప్రకృతిపై అవగాహన

నర్సీపట్నం: విద్యార్థులకు ప్రకృతిని గురించి అవగాహన కలిగించేందుకు ప్రతి శనివారం ప్రకృతి పిలుస్తోంది పేరుతో పర్యటనలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఎన్.ప్రతీప్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన వనం-మనం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత లోపించి సకాలంలో వర్షాలు కురవకపోవడం, ఆకస్మిక వరదలు, తుపానులు ఏర్పడుతున్నాయన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరించినప్పటికీ చెట్ల పెంపకాన్ని వేగవంతం చేసే ప్రక్రియ లేదని, మొక్కలు కాలక్రమంలో సంరక్షణలో పెరిగి పెద్దవై చెట్లుగా, వృక్షాలుగా పెరగవలసిందేనని పేర్కొన్నారు. రాత్రికి రాత్రి వనాలను సృష్టించడం వీలుకాదని గుర్తించాలన్నారు. మానవాళి జీవనానికి పంచభూతాలతో పాటుగా చెట్లు కీలకమని, జంతువులు, పక్షులు, మానవులు వృక్షాలపై ఆధారపడి జీవిస్తాయని ప్రతీప్‌కుమార్ చెప్పారు. జాతీయ అటవీ విధానం ప్రకారం భూభాగంలో 33 శాతం మేర అడవులు ఉండాలన్నారు. నేడు అటవీ విస్తీర్ణం 23 శాతానికి తగ్గిపోయిందన్నారు.



మాట్లాడుతున్న ప్రతీప్‌కుమార్

కోటి 24 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో కేవలం 26 లక్షల 90 వేల హెక్టార్లలో మాత్రమే అడవులు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితాంధ్ర ప్రదేశ్ పథకం ప్రకారం 2029 నాటికి రాష్ట్రంలో 50 శాతం అడవులు పెంపొందించేందుకు చర్యలు చేపట్టారన్నారు. డివిజనల్ అటవీశాఖాధికారి గెడ్డం శేఖర్‌బాబు మాట్లాడుతూ డివిజన్‌లో చేపట్టిన వనం-మనం కార్యక్రమం గూర్చి వివరించారు. వనమహోత్సవ గీతాలతో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుకల రమణమ్మ, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ సీహెచ్.రవీంద్రనాథ్, రేంజర్ బి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఒకే ఈతలో 3 గొర్రె పిల్లలు


మూడు పిల్లలకు జన్మనిచ్చిన గొర్రె

తగరపువలస (మధురవాడ): భీమిలి రూరల్ మండలం పాత మూలకుద్దులో ఓ గొర్రెకు ఒకే ఈతలో మూడు పిల్లలు పుట్టాయి. మూలకుద్దు మాజీ వీఆర్‌వో కొయ్య అప్పల సూర్యనారాయణరెడ్డి తన పెరుట్లో పెంచుతున్న గొర్రెల మందలో ఒక దానికి శనివారం రెండో ఈతలో 3 పిల్లలు పుట్టాయి. సాధారణంగా గొర్రెకు ఒక పిల్ల, మహా అయితే రెండు పుడతాయి. ఒకే సారి మూడు పుట్టడం చాలా అరుదైన విషయమని యజమాని తెలిపారు.

ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంది

- నిరాశా, నిస్పృహలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు
- క్రీస్తును గురించి తెలుసుకుంటే జీవితంలో మంచి మార్పు
- 'రిస్టోర్' యూత్ మీట్‌లో బ్రదర్ అనిల్‌కుమార్


మాట్లాడుతున్న బ్రదర్ అనిల్‌కుమార్


హాజరైన యువత



సంగీతంతో రంజింపచేస్తున్న సౌండ్స్ ఆఫ్ ద నేషన్స్ బ్యాండ్

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తరం): అనేక మంది వ్యసనాలకు బానిసలై, నిరాశా నిస్పృహలతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ప్రముఖ అంతర్జాతీయ క్రైస్తవ మత బోధకుడు, అనిల్ వరల్డ్ ఇవాంజలిజమ్ వ్యవస్థాపకుడు బ్రదర్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. సిరిపురంలోని వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో 'రిస్టోర్' యూత్ మీట్ పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా తన సందేశాన్ని వినిపించారు. తాను యేసు క్రీస్తును గురించి తెలుసుకున్న తరువాత తన జీవితంలో కలిగిన మార్పును యువతకు వివరించారు. తొందరపడి ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదని.. ప్రతి సమస్యకు యేసు క్రీస్తులో సమాధానముందని.. అటువంటి సమాధానాన్ని తాను పొందుకున్నానని.. అందుకే.. అనేక దేశాల్లో యేసుక్రీస్తును గురించి తెలియజేస్తున్నానని ఉద్బోధించారు.

'ఫౌంటెయిన్ ఆఫ్ లైఫ్' ఎడిటర్ బ్రదర్ సన్నీ జోసఫ్ మాట్లాడుతూ, యువత ఎదుర్కొంటున్న సవాళ్లు, తల్లితండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

విశాఖలో 'రిస్టోర్' మినిస్ట్రీస్‌ను ప్రారంభించిన మోనికా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ తాను కొందరు యువకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని తెలిపారు. ఎందరో యువతను తాను దగ్గరగా గమనించిన అనుభవంతో వారు తమ జీవితాలను అంతం చేసుకోకుండా ఉండేందుకు, తాను యేసు ద్వారా పొందిన సంతోషాన్ని ఇతరులతో పంచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో దాదాపు రెండు వేలమంది క్రైస్తవ యువత పాల్గొన్నారు. కాగా, ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ క్రైస్తవ మ్యూజిక్ బ్యాండ్ 'సౌండ్స్ ఆఫ్ ద నేషన్స్' బృందం వీనులవిందైన సంగీతం, గీతాలతో యువతను పరవశింపజేసింది.

పర్యాటకానికి సొబగులు

- రూ.345.5 కోట్లతో అభివృద్ధి
- ఏజెన్సీని అగ్రస్థానంలో నిలుపుతాం
- బీచ్ టూరిజం కొత్త పుంతలు
- వచ్చే నెల నుంచి ఉత్సవాలు
- కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, చిత్రంలో వుడా వీసీ బసంత్‌కుమార్, టూరిజం ఈడీ శ్రీరాములనాయుడు

విశాఖసిటీ: జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేందుకు రూ.346.5 కోట్లతో అనేక ప్రాజెక్టులు చేపడుతున్నామని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. బీచ్‌ల అభివృద్ధితో పాటు మన్యం ప్రాంతానికి పర్యాటక సొబగులు అద్దుతున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక భావన కలిగేలా.. బుద్ధిస్ట్ టూరిజం, దేశ, విదేశీ సందర్శకులను ఆకట్టుకునేలా వచ్చే నెల నుంచి టూరిజం ఫెస్టివల్స్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్‌తో పాటు వుడా వీసీ బసంత్ కుమార్, టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీరాములనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పర్యాటక అభివృద్ధి పరంగా జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు.

- పర్యాటక అభివృద్ధిలో భాగంగా రూ.1.13 కోట్లతో తొట్లకొండ వ్యూ పాయింట్, మంగమూరిపేట బీచ్, కేడీపేట, గొలుగొండ, టైడా రిసార్ట్స్, ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేశారు.
- రూ.13.60 కోట్లతో తొట్లకొండ, రేవుపోలవరం, రుషికొండ బీచ్, మధురవాడ హిల్ టాప్ రోడ్ అభివృద్ధి చేశారు.
- రూ.20 లక్షలతో విమానాశ్రయం వద్ద సమాచార కేంద్ర అభివృద్ధి పనులు ఈ నెల 31లోపు పూర్తి చేయనున్నారు.
- రూ.35 లక్షలతో అనంతగిరిలోని తాడిగూడ జలపాతం వద్ద వాష్‌రూమ్స్, కెఫెటేరియా, దుస్తులు మార్చుకునే గదులు, వ్యూ పాయింట్ల ఏర్పాటు పనులు అక్టోబర్ 31లోపు పూర్తి చేయనున్నారు.
- లంబసింగి, డల్లాపల్లి వద్ద మొదటి విడతలో రూ.8 కోట్లతో 15 కాటేజీలు, రెస్టారెంట్లు, పార్కింగ్ ప్రాంతాలు నిర్మాణం చేయనున్నారు.
- మంగమూరిపేట వాటర్ స్పోర్ట్స్ వద్ద రూ.2 కోట్లతో ఫ్లోటింగ్ జెట్టీ, షాక్స్, మరుగుదొడ్ల ఏర్పాటు పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నారు.
- రూ.కోటిన్నరతో యారాడ బీచ్ అభివృద్ధి, రూ.3 కోట్లతో ఎంవీపీ సర్కిల్‌లో పర్యాటక భవన్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు.
- రూ.కోటితో తొట్లకొండ, బావికొండ వద్ద ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్‌తో పాటు పర్యాటకులకు అవసరమైన సదుపాయాలు కల్పించనున్నారు. ఈ పనులు వుడా చేపట్టనుంది.
- రూ.1.50 కోట్లతో ఆర్‌కే బీచ్, రుషికొండ వద్ద సేఫ్ స్విమ్మింగ్ జోన్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు.
- రూ.12 లక్షలతో తాండవ రిజర్వాయర్ వద్ద పార్క్, రూ.15 లక్షలతో నాతవరం మండలంలోని సరుగుడు వాటర్‌ఫాల్స్ వద్ద మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు.
- రూ. 68 లక్షలతో అరకు ప్రాంతంలో వీధి దీపాలు, డస్ట్‌బిన్లు ఏర్పాటుతో పాటు విశాఖ, అరకు రైల్వే స్టేషన్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.
- రూ.15 లక్షలతో తాజంగి వద్ద ఉన్న పాత ఇరిగేషన్ గెస్ట్‌హౌస్‌ను డార్మిటరీ–రెస్టారెంట్‌గా అభివృద్ధి చేయనున్నారు.

ఐఎన్‌ఎస్ విరాట్ ఇక్కడే..

ఏడాది కాలానికి పైగా ఊరిస్తున్న ఐఎన్‌ఎస్ విరాట్ ప్రాజెక్టు విశాఖకే వస్తుందని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఇందుకు రెండు స్థలాలు గుర్తించామనీ.. త్వరలోనే ఎక్కడ ఏర్పాటు చేస్తామనే విషయాన్ని వెల్లడిస్తామని తెలిపారు. పీఎంసీ కోసం కన్సెల్టెన్సీని నియమించామని తెలిపారు. టెక్నో ఎకనమిక్ ఫీజిబులిటీపై నాటెక్స్ మేరీటైమ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ అధ్యయనం చేస్తోందన్నారు. ప్రాజెక్టు వ్యయంపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదన్నారు. సాగరమాల పథకంలో భీమునిపట్నంలో రూ.49 కోట్లతో పాసింజర్ జెట్టీ నిర్మించనున్నట్టు చెప్పారు.రూ.110 కోట్లతో బుద్ధిస్ట్ సర్క్యూట్ ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. గుంటూరు జిల్లా విజయపురి నుంచి శ్రీకాకుళం జిల్లా శాలిహుండం వరకూ బౌద్ధారామాలను కలుపుతూ బుద్ధిస్ట్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇందుకోసం జిల్లాలోని తొట్లకొండ, బావికొండను రూ.37 కోట్లు, బొజ్జన్న కొండలో రూ.8 కోట్లతో బౌద్ధారామాలను అభివృద్ధి చేయనున్నామన్నారు. చిత్ర ప్రదర్శనతో కూడిన సమాచార కేంద్రం, అంతర్జాతీయ ధ్యానకేంద్రం, బుద్ధిస్ట్ కల్చరల్ సెంటర్, ఫుడ్ కోర్టు, విశ్రాంతగదులు, మరుగుదొడ్లు, పార్కింగ్ ప్రదేశం మొదలైన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. కేంద్ర పర్యాటక శాఖ ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చిందని, త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలపైకెక్కుతుందని కలెక్టర్ వెల్లడించారు.

సెప్టెంబర్ నుంచి పర్యాటక ఉత్సవాలు

- పర్యాటకులను ఆకర్షించే విధంగా విశాఖ జిల్లాను ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా 2017–18 సంవత్సరానికి ప్రత్యేక ఈవెంట్స్ క్యాలెండర్ రూపొందించారు.
- సెప్టెంబర్ చివరి వారంలో రూ.2 కోట్లతో సౌండ్ ఆన్‌ది క్లౌడ్స్ ఆఫ్ వైజాగ్ పేరుతో అంతర్జాతీయ స్థాయి మ్యూజికల్ ఫెస్టివల్
- విజయదశమి సందర్భంగా 5 రోజుల పాటు దసరా ఉత్సవాలు
- అక్టోబర్ 7, 8 తేదీల్లో రూ.2కోట్లతో జాతీయ అంతర్జాతీయ స్థాయి కళాకారులతో ఫ్రింజ్ ఫెస్టివల్
- రూ.2 కోట్లతో నవంబర్ 11,12 తేదీల్లో హార్స్ రైడింగ్, శాండ్ మారథాన్
- రూ.3 కోట్ల వ్యయంతో డిసెంబర్ మొదటి వారంలో ఐదు రోజుల పాటు యాచ్ పెంటాగోనల్
- నవంబర్ చివరి వారంలో గానీ, డిసెంబర్ మొదటి వారంలో గానీ రూ.75 లక్షలతో 200 కార్లతో విశాఖ నుంచి అరకు వరకు టీఎస్‌డీ కార్ల ర్యాలీ
- డిసెంబర్ 22 నుంచి 25 వరకూ రూ.3 కోట్లతో విశాఖ ఉత్సవ్
- 2018 జనవరి 22–28 వరకూ వివిధ రాష్ట్రాల సంప్రదాయ వంటల పోటీలకు సంబంధించిన కుకింగ్ ఒలింపియాడ్

వీటితో పాటు అరకులో ఫ్లవర్ ఫెస్టివల్, వాటర్ ఫాల్ ఫెస్టివల్స్ నిర్వహించనున్నారు. సెప్టెంబర్ మూడోవారంలో ఏపీ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ వర్క్‌షాప్, నవంబర్ 19, 20 తేదీల్లో వివిధ రాష్ట్రాల నుంచి 350 మందితో ఏడీటీవోఐ నేషనల్ కన్వెన్షన్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అన్ని ప్రాజెక్టులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి విశాఖను పర్యాటక రంగంలో అగ్రస్థానంలో నిలబెడతామని వివరించారు.

ఒడ్డిమెట్ట వినాయకుడి ఆదాయం రూ.3.3లక్షలు

నక్కపల్లి: ఒడ్డిమెట్ట లక్ష్మీగణపతికి వినాయక చవితి నాడు రూ.3.3లక్షల ఆదాయం లభించింది. ఆ ఒక్క రోజుకు సంబంధించి హుండీలను శనివారం లెక్కించారు. హుండీల ద్వారా రూ.1,89,499లు, రూ.10ల సాధారణ దర్శనం ద్వారా రూ.52,180లు, రూ.20ల ప్రత్యేక దర్శనం ద్వారా రూ.56వేలు, కేశఖండన టికెట్ల ద్వారా రూ.810లు, భక్తుల విరాళాల ద్వారా రూ.3545లు, కొబ్బరి ముక్కల వేలం ద్వారా రూ.36వేలు ఆదాయం లభించిందని ఈవో పీవీఎస్‌రాజు తెలిపారు. గతేడాది కంటే ఈ ఏడాది రూ.50వేలు తగ్గింది. గతేడాది రూ.3.85లక్షలు వచ్చింది. ప్రసాదాలను దేవస్థానం వారే తయారు చేసి అప్పట్లో విక్రయించడంతో ఆదాయం ఎక్కువ వచ్చింది. ఈ ఏడాది దేవస్థానం వారు విక్రయించలేదు. కొంతమంది దాతలు ఉచిత ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ప్రసాద విక్రయానికి వేలం నిర్వహిస్తే అదనంగా మరో రూ.30వేలు సమకూరేది. తొమ్మిది రోజుల పాటు ఇక్కడ ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ లెక్కింపులో సర్పంచ్ దేవర సత్యనారాయణ, దేవస్థానం మాజీ చైర్మన్ దండు బలరామరాజు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు నిరాశ

సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా నేత ప్రవీణ్ విమర్శ

అనకాపల్లి: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినప్పటికీ నిరుద్యోగులకు రిక్తహస్తం మిగిల్చిందని జిల్లా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల ప్రవీణ్ అన్నారు. పట్టణంలోని శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ ఈ మూడేళ్లలో ఎంత మందికి ఉద్యోగాలు కల్పించారో? ఎంతమందికి బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతిపై ఎన్నికలలో హామీ ఇచ్చి, తీరా గెలిచాక మభ్య పెడుతున్నారని విమర్శించారు. ఇటీవల విడుదల చేసిన బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగ భృతికి రూ. 500 కోట్లు కేటాయించినట్లు చెప్పి నిరుద్యోగులను మోసగించారని ఆరోపించారు. ఇప్పటి వరకూ నిరుద్యోగ భృతికి ఎంత మంజూరు చేశారో బహిరంగ పరిచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పిళ్లా అజయ్, కార్యదర్శి మళ్ల లక్ష్మణ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రామసుధాకర్ పాల్గొన్నారు.

జూలో వనం-మనం



జూలో మొక్క నాటుతున్న సీసీఎఫ్ రాహుల్ పాండే

ఆరిలోవ: జూలో శనివారం వనం–మనం కార్యక్రమం చేపట్టారు. చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ పారెస్టు(సీసీఎఫ్) రాహుల్ పాండే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జూ క్యూరేటర్ బి.విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గుంటూరుకు బీసీ సంఘ నాయకుల పయనం



మాట్లాడుతున్న నగర అధ్యక్షుడు బుగత నర్సింగరావు

సీతమ్మధార: గుంటూరులో నిర్వహించనున్న బీసీ రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి విశాఖ నుంచి ఆ సంఘ నాయకులు శనివారం బయలుదేరి వెళ్లారు. అంతకుముందు సీతమ్మధారలోని ఎస్‌ఎఫ్‌ఎస్ పాఠశాల వెనుక ఉన్న సంఘ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గొలగాని కిశోర్ కుమార్ మాట్లాడుతూ బీసీల రాజకీయ చైతన్యం, భవిష్యత్ కార్యచరణపై సమావేశంలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రాజకీయ పార్టీ, రాష్ట్ర స్థాయిలో కోర్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై ప్రస్తావన ఉంటున్నారు. 13 జిల్లాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. సంఘం నగర అధ్యక్షుడు బుగత నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేషగిరి, ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరవ రాంబాబు, గౌరవ అధ్యక్షుడు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి గొర్లె శ్రీనివాసనాయుడు, మహిళా అధ్యక్షురాలు రాజగిరి ఉదయగౌరి, శీలం నాగేశ్వరరావు, జగన్నాథం పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్లలో స్వచ్ఛ ఆహార్

తాటిచెట్లపాలెం: స్వచ్ఛ పక్వాడాలో భాగంగా శుక్ర, శనివారాల్లో ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ రైల్వే సిబ్బంది స్వచ్ఛ ఆహార్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రయాణికులకు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను అందించే దిశగా రైల్వే స్టేషన్లలోని క్యాంటీన్, స్టాళ్లను తనిఖీలు చేశారు. కొన్ని రైళ్లలోని ప్యాంట్రీకార్లలో పరిశుభ్రత డ్రైవ్ చేపట్టారు. అన్ని స్టేషన్లలో కేటరింగ్ యూనిట్లను తనిఖీలు చేశారు. డివిజనల్ రైల్వే మేనేజర్ ముకుల్ శరణ్ మాథుర్ శనివారం విశాఖపట్నం రైల్వేస్టేషన్ జ్ఞానాపురం వైపు ఉన్న పరిసరాలు, ప్లాట్‌ఫాంలను పరిశీలించారు.

చరణ్ గ్రూప్ నూతన వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న బాబు తదితరులు

గాజువాక: కొత్తవలసలో నూతనంగా ఏర్పాటు చేసిన చరణ్ గ్రూప్ లే అవుట్ బ్రోచర్‌ను శుక్రవారం ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వేముల పరంథామ నాయుడు (బాబు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగరంలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో టూరిజం పరంగా కొత్తవలస అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు మంచి ఆస్తిని అందుబాటు ధరతో ఇవ్వాలన్న సంకల్పంతో కొత్తవలసకు రెండు కిలోమీటర్ల దూరంలో వుడా అనుమతులతో ఈ లే అవుట్‌ను ఏర్పాటు చేశామన్నారు. వుడా నిబంధనల ప్రకారం అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. కొనుగోలుదారులకు బ్యాంకు రుణ సౌకర్యం కూడా కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమం అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. కార్యక్రమంలో చరణ్ గ్రూప్ ప్రతినిధి బాలరాజ్ గౌడ్, బ్రాంచి మేనేజర్ కల్పన పాల్గొన్నారు.

మధురవాడ - రాముునాయుడు: 9010275754
పీఎంపాలెం-సత్యనారాయణ: 9505507672
పద్మనాభం-బంగారునాయుడు: 9640947827
కొమ్మాది-ఎంవీఎస్ బాపూజీ: 9666203555

నిజమైన బాధితులకే పరిహారం

ఆనందపురం :

ప్రభుత్వం వివిధ అవసరాల కోసం సేకరిస్తున్న ప్రభుత్వ భూముల విషయంలో నిజమైన బాధితులకే పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దారు కె.వి.ఈశ్వరరావు చెప్పారు. కణమాంలో ఏపీఐఐసీ కోసం సేకరించనున్న ప్రభుత్వ భూముల సాగుదార్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కణమాం సర్వేనంబరు 50లో ఉన్న సుమారు 150 ఎకరాలను సేకరించనున్నామని, ఈ మేరకు రూపొందించిన జాబితాను సభలో చదివి వినిపించారు. జాబితాలో అనర్హులెవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ యర్రరాము మాట్లాడుతూ రైతుల సాగులో ఉన్న మొత్తం భూములను ప్రభుత్వం సేకరించనున్న దృష్ట్యా ఎకరాకు రూ.20 లక్షల వరకు నష్టపరిహారం అందించాలని కోరారు. కొలతలు సక్రమంగా చేయాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దారు ఈశ్వరరావు మాట్లాడుతూ జీపీఎస్ పద్ధతిలో కొలతులు వేయడం వల్ల కచ్చితమైన విస్తీర్ణాలు లభ్యమవుతాయని చెప్పారు. పలువురు మహిళలు మాట్లాడుతూ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయనున్నామని ప్రభుత్వం చెబుతుందని, పరిశ్రమలు ఏర్పాటైతే అర్హతలను బట్టి స్థానికులకే ముందు ఉద్యోగావకాశాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీయిస్తేనే భూములను అప్పగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ వరలక్ష్మి, సర్వేయరు బంగారుతల్లి, సర్పంచ్ సియ్యాద్రి శ్రీను, మాజీ సర్పంచ్ సియ్యాద్రి పరదేశి, వీఆర్వో విజయశ్రీ, పంచాయతీ కార్యదర్శి పుష్పరాజ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు ఈశ్వరరావు


బొజ్జ గణపతితో సిరిపురానికి చెందిన అఖిలా సింగ్ సెల్ఫీ



గణేశుడితో యువకుడి సెల్ఫీ.. పీఎంపాలెం ఆఖరు బస్టాపు ఎన్‌కేఎం అపార్ట్‌మెంట్స్ వద్ద ఏర్పాటు చేసిన మట్టి గణపతి వద్ద సెల్ఫీ దిగిన యువతి



వినాయక చవితికి మీ ఇంట్లో.. మీ వీధిలో.. మట్టి వినాయకుడిని ప్రతిష్టించి పూజిస్తున్నారా? ఇంకేం.. మీ గణేశుడితో సెల్ఫీని క్లిక్ మనిపించండి. వాట్సాప్ ద్వారా ఈ కింది నంబరుకు వెంటనే పంపించండి. 'సాక్షి' ప్రచురిస్తుంది. మొబైల్ నంబర్, చిరునామా పంపడం మరువకండి.

మా వాట్సాప్ నంబర్: 9492546432

మట్టిమేలు తలపెట్టవోయ్

మధురవాడలో సోలార్ వినాయకుడు


సోలార్ వినాయకుడు వద్ద నిర్వాహకులు

మధురవాడ: నగరంలోని మధురవాడ ఐటీ సెజ్ సమీపంలో సోలార్ వినాయకుడిని ఏర్పాటు చేశారు. ఎలక్ట్రోనా ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్ సిబ్బంది దీనిని తయారుచేసి ఏర్పాటు చేశారు. విద్యుత్ శక్తిని పొదుపు చేసి సోలార్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఇలా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇందులో గోవింద్, కనకరాజు, ఎస్ఆర్‌కే రెడ్డి, బాలు, లక్ష్మణరావు, విజయ, శివ పాల్గొన్నారు.

ప్రపంచదేశాలకు అమ్మ


బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

తగరపువలస: మదర్ థెరిసా 123 దేశాల్లో 610 సంఘాల ద్వారా ధర్మశాలలు, చికిత్సా కేంద్రాలు, అనాథ శరణాలయాలు ఏర్పాటు చేశారని బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. భీమిలి మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు మండలస్థాయి డ్రాయింగ్, వ్యాసరచనపోటీలను టీచర్స్ హెల్ప్ సంస్థ నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. సంస్థ గౌరవ అధ్యక్షుడు కె.ముత్యాలరావు, మరగడ రామకృష్ణ,చెట్టి సింహాచలం పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని వారిపై చర్యలు

ట్రాఫిక్ సీఐ వెంకటరమణ


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ వెంకటరమణ

ఆనందపురం : నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ డి.వెంకటరమణ హెచ్చరించారు. వేములవలసలో శనివారం ట్రాఫిక్ పోలీసులు ఆటో వాలాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల లైసెన్స్‌లు లేకుండా మైనర్లు ఆటోలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాంటి వారు పట్టుబడితే అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తామన్నారు. ఎంవీ ఇన్‌స్పెక్టర్ టి.దుర్గా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వాహనాలకు ఇన్సూరెన్స్ లేకుండా నడపడం వల్ల ప్రమాద సమయంలో వాహన యాజమానులతో పాటు క్షతగాత్రులకు భద్రత లేకుండా పోతుందన్నారు. ముందు షీట్లలో కూర్చోబెట్టుకోవడం, సడన్ బ్రేక్‌లు వేయడం శ్రేయస్కరం కాదన్నారు. ఆటో వాలాలకు కర పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ పి.సోమరాజు, హెచ్‌సీ తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'సాంకేతిక' లో స్వచ్ఛభారత్

పీఎంపాలెం : ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు యువత స్వచ్ఛభారత్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని పరిసరాల పరిశుభ్రతకు పాటు పడాలని ఏయూ రిజిస్ట్రార్ వి. ఉమామహేశ్వరరావు కోరారు. పీఎంపాలెం సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరిసరాల శుభ్రతతో ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో సాంకేతిక విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్‌వీహెచ్ రాజేంద్ర, కళాశాల డైరెక్టర్ కేఎస్‌పీ రావు, ప్రధాన అధ్యాపకులు ఘనశ్యామ్ , మురళీ, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.


సాంకేతిక విద్యాపరిషత్ కళాశాలలో మొక్కలు నాటుతుతున్న సిబ్బంది

అగ్నిప్రమాద బాధితులకు వితరణ


వస్తువులు పంపిణీ చేస్తున్న ఎల్లాజీ తదితరులు

తగరపువలస(అన్నవరం): భీమిలి మండలం అన్నవరంలో ఇటీవల అగ్నిప్రమాదంలో ఇళ్లు కాలిపోయిన నాలుగు కుటుంబాలకు శనివారం మత్స్యకార నాయకుడు మేరుగు ఎల్లాజీ రూ.20వేల విలువైన బియ్యం, దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లాజీ మాట్లాడుతూ తన తండ్రి సూరిబాబు జ్ఞాపకార్థం బాధితులకు వీటిని అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మైలపల్లి గురమ్మ, ఉప సర్పంచ్ మైలపల్లి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు మైలపల్లి రామస్వామి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాలుగో వార్డు కమిటీల నియామకం

పీఎంపాలెం: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పనిచేసే వార్డు కమిటీలను ఏర్పాటు చేసినట్టు ఆ పార్టీ వార్డు అధ్యక్షుడు గాదె రోశిరెడ్డి అన్నారు. కమిటీల ప్రతినిధుల వివరాలను ఆయన శనివారం స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వార్డు గౌరవ సలహాదారుగా బొల్లంరెడ్డి స్వామిని, పార్టీ మహిళా అధ్యక్షురాలిగా ధర్మాల సుజాతను నియమించామన్నారు. పార్టీ యువజన విభాగం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా రాయన సాయికుమార్‌ను, కట్టా సత్యనారాయణ, బీసీసెల్ అధ్యక్షుడిగా బొట్టా అప్పలరాజు, ,విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా భరణీరోహిత్‌ను నియమించామన్నారు. సంయుక్త కార్యదర్శులుగా చందక విశ్వేశ్వరరావు, అన్నంవెంటేశ్వర్లు, వీవీ నరసింహారావు, బోర రవికుమార్‌లను నియమించారు. వార్డు సంయుక్త కార్యదర్శులుగా మున్నం వెంకటనారాయణరావు,వాండ్రాసి వెంకటఅప్పారావు, పత్రా జోగారావు, ఎస్ .సోమయాజులు(రాంజీ)ఎస్‌కె అల్తాఫ్,పిట్టా రామకృష్ణ, బంక సురేష్, పండూరి మళ్లేశ్వరరావు, జామి రాజులను నియమించామన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వార్డు కమిటీల ప్రతినిధులకు రోశిరెడ్డి పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుంటుబోయిన శ్రీనివాస్‌యాదవ్,గుమ్మడి మధు, పోతిన సూరిబాబు, బోయి సూరిబాబు రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎస్టీయూ సమావేశం

పద్మనాభం: పద్మనాభం జిల్లా పరిషత్ బంగ్లా వద్ద ఆదివారం మండల ఎస్టీయూ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి జగదీష్‌బాబు తెలిపారు. సమావేశానికి ఎస్టీయూ విశాఖ జిల్లా అధ్యక్షుడు శామ్యూల్, ప్రధాన కార్యదర్శి ఇమంది పైడిరాజు హాజరవుతారని చెప్పారు.ఉదయం 10.30 గంటలకు ప్రారంభః కానున్న సమావేశానికి ఎస్టీయూ సభ్యులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

రాయగడ- టిట్లాఘడ్‌లో కొనసాగుతున్న

రైళ్లు రద్దు,దారి మళ్లింపు



తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర) : వరదల్లో కొట్టుకుపోయిన రాయగడ–టిట్లాఘడ్ రైల్వే బ్రిడ్జి పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం సింగిల్‌లైన్ ద్వారా కొన్ని రైళ్లు రాకపోకలు సాగిస్తుండగా మరికొన్ని దారి మళ్లించి కొనసాగిస్తున్నారు.

దారి మళ్లించిన రైళ్లు : సెప్టెంబరు 3వ తేదీన హతియాలో బయలుదేరాల్సిన రైలు నంబరు. 12835–హతియా–యశ్వంత్‌పూర్, సెప్టెంబరు 6వ తేదీన యశ్వంత్‌పూర్‌లో బయలుదేరాల్సిన రైలు నెం. 12836–యశ్వంత్‌పూర్–హతియా ఎక్స్‌ప్రెస్

☛ అసన్‌సోల్‌లో సెప్టెంబరు 6న బయలుదేరాల్సిన రైలు నెం. 12376 అసన్‌సోల్–చెన్నై ఎక్స్‌ప్రెస్, చెన్నైలో సెప్టెంబరు 9న బయలుదేరాల్సిన రైలు నెం.12375–చెన్నై–అసన్‌సోల్ ఎక్స్‌ప్రెస్

☛ టాటానగర్‌లో సెప్టెంబరు 1న బయలుదేరాల్సిన రైలు నెం12889–టాటా–యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్, యశ్వంత్‌పూర్‌లో సెప్టెంబరు 4న బయలుదేరాల్సిన రైలు నెం. 12890 యశ్వంత్‌పూర్–టాటా ఎక్స్‌ప్రెస్

☛ హతియాలో సెప్టెంబరు 2న బయలుదేరాల్సిన రైలు నెం.18637 హతియా–బెంగళూరు కంటోన్మెంట్ ఎక్స్‌ప్రెస్, బెంగళూరు కంటోన్మెంట్‌లో సెప్టెంబరు 5న బయలుదేరాల్సిన రైలు నెం. 18638 బెంగళూరు కంటోన్మెంట్–హతియా ఎక్స్‌ప్రెస్

☛ హతియాలో సెప్టంబరు 4న బయలుదేరాల్సిన రైలు నెం.22837 హతియా–ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్, ఎర్నాకుళంలో సెప్టెంబరు 7న బయలుదేరాల్సిన రైలు నెం.22838 ఎర్నాకుళం–హతియా ఎక్స్‌ప్రెస్

☛ టాటానగర్‌లో సెప్టెంబరు 7న బయలుదేరాల్సిన రైలు నెం.18111 టాటా–యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్, యశ్వంత్‌పూర్‌లో సెప్టెంబరు 10న బయలుదేరాల్సిన రైలు నెం.18112 యశ్వంత్‌పూర్–టాటా ఎక్స్‌ప్రెస్

సెప్టెంబరు 30వరకు రద్దయిన రైళ్లు

☛ రైలు నెం.58529/58530 దుర్గ్–విశాఖపట్నం–దుర్గ్ పాసింజర్

☛ రైలు నెం.58301/58302 సంబల్‌పూర్–కోరాపుట్–సంబల్‌పూర్ పాసింజర్

☛ రైలు నెం.18107/18108 రూర్కెలా–కోరాపుట్–రూర్కెలా ఎక్స్‌ప్రెస్

☛ రైలు నెం. 18211/18212 దుర్గ్–జగదల్‌పూర్–దుర్గ్ ఎక్స్‌ప్రెస్

గమ్యం కుదించిన రైళ్లు : రైలు నెం. 18301/18302 సంబల్‌పూర్–రాయగడ–సంబల్‌పూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు సంబల్‌పూర్–మునిగుడ–సంబల్‌పూర్ స్టేషన్‌ల మధ్య ప్రయాణిస్తుంది. సెప్టెంబరు 30 వరకు ఈ రైలుకు రాయగడ–మునిగుడ స్టేషన్‌ల మధ్య రాకపోకలు ఉండవు.

☛ రైలు నెం.17481/17482 బిలాస్‌పూర్–తిరుపతి –బిలాస్‌పూర్ ఎక్స్‌ప్రెస్ వయా రాయ్‌పూర్, గొండియా, బల్హార్షా, విజయవాడ స్టేషన్‌ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

☛ మిగిలిన రైళ్లు సాధారణ మార్గంలోనే ప్రయాణిస్తాయని ఈస్ట్‌కోస్ట్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ జి.సునీల్‌కుమార్ తెలియజేసాశారు.

భారీ వర్షాలకు పలు రైళ్లు రద్దు

నార్త్ ఫ్రంటియర్ రైల్వే పరిధి కతిహార్ డివిజన్‌లో భారీ వర్షాల కారణంగా పలు రైళ్లను రద్దు చేశారు. ఈస్ట్‌కోస్ట్‌రైల్వే మీదుగా ప్రయాణించాల్సిన రద్దయిన రైళ్ల వివరాలు

☛ కామాఖ్యలో ఈనెల 29న బయలుదేరాల్సిన రైలు నెం. 12504 కామాఖ్య–బెంగళూరు కంటోన్మెంట్ ఎక్స్‌ప్రెస్

☛ గౌహతిలో ఈనెల 28, 29 తేదీల్లో బయలుదేరాల్సిన గౌహతి–బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510)

☛ గౌహతిలో ఈ నెల 31న బయలుదేరాల్సిన గౌహతి–సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(12514)

☛ గౌహతిలో ఈ నెల 30న బయలుదేరాల్సిన గౌహతి–త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్ (12516)

☛ కామాఖ్యలో 30న బయలు దేరాల్సిన కామాఖ్య–యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(12552)

☛ కామాఖ్యలో 31న బయలు దేరాల్సిన కామాఖ్య–పూరి ఎక్స్‌ప్రెస్(15644)

☛ గౌహతిలో 28న బయలు దేరాల్సిన గౌహతి–సికింద్రాబాద్ స్పెషల్ (07150)

☛ త్రివేంద్రంలో 27న, సెప్టెంబరు 3వ తేదీన బయలుదేరాల్సిన త్రివేంద్రం–గౌహతి ఎక్స్‌ప్రెస్ 12515)

☛ తాంబరంలో ఈ నెల 28న బయలుదేరాల్సిన తాంబరం చెన్నై ఎగ్మోర్ – గౌహతి ఎక్స్‌ప్రెస్ (15629)

☛ కన్యాకుమారిలో ఈ నెల 31న బయలు దేరాల్సిన కన్యాకుమారి –డిబ్రూఘడ్ ఎక్స్‌ప్రెస్ (15905)

☛ త్రివేంద్రంలో 29న బయలు దేరాల్సిన త్రివేంద్రం–గౌహతి ఎక్స్‌ప్రెస్ (12507)

12)తాంబరంలో ఈ నెల 31న బయలుదేరాల్సిన తాంబరం –డిబ్రూఘడ్ ఎక్స్‌ప్రెస్ (15929)

ప్రత్యేక రైళ్లు ఇవే..

☛ సాంత్రాగచ్చి నుంచి ఈ నెల 26వ రైలు నెం. 06906 సాంత్రాగచ్చి–కన్యాకుమారి స్పెషల్

☛ హౌరా నుంచి 27న హౌరా–సికింద్రాబాద్ స్పెషల్ (07183)

☛ త్రివేంద్రం నుంచి 27న త్రివేంద్రం –హౌరా స్పెషల్ (06515)

☛ హౌరా నుంచి 31న హౌరా – త్రివేంద్రం స్పెషల్ (06516)

☛ హౌరా నుంచి 27న హౌరా – బెంగళూరు స్పెషల్ (02502)

విశాఖ అభివృద్ధిలో రియల్ ఎస్టేట్ పాత్ర కీలకం

- స్టీల్ ప్లాంట్ సీఎండీ మధుసూదన రావు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మదుసూదనరావు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): విశాఖ నగరం అభివృద్ధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల పాత్ర కీలకమని స్టీల్ ప్లాంట్ సీఎండీ మధుసూదనరావు అన్నా రు. ది హిందూ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని హోటల్ గేట్ వేలో ఏర్పాటు చేసిన లివింగ్ స్పేస్–2017ను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి తగాదలు లేని స్థలా లను, భవనాలను ప్రజలకు అందించాలని సూచించారు. నగరంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వెంచర్స్ భవిష్యత్‌ను దృష్టిలోపెట్టుకుని వేయాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఎక్స్‌పో ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు

- ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్



సదస్సులో ప్రసంగిస్తున్న ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.సుధాకర్

పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణ) : దేశంలో ప్రజలందరికీ ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందాలని ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.సుధాకర్ అన్నారు. కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వైద్యుల వార్షిక సదస్సులో ప్రసంగించారు. ఇలాంటి సదస్సులు వైద్యులందరికీ ఉపయోగకరంగా ఉంటాయని, వైద్య రంగంలో సాధించిన విజయాలను గురించి తెలియజేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ త్రివేంద్రం శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్.రాజగోపాల్ మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కలిగే విధంగా భారతీయ వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ డాక్టర్ బి.దేవిమాధవి ప్రసంగించారు. సదస్సులో ఏఎంసీలోని పలు విభాగాలకు చెందిన వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

వచ్చే నెలలో పాస్‌పోర్టు మేళా



మాట్లాడుతున్న గంట్ల శ్రీనుబాబు

సీతమ్మధార(విశాఖ ఉత్తర): వీజేఎఫ్ సభ్యులకు సెప్టెంబర్ రెండో వారంలో పాస్‌పోర్టు మేళా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, దుర్గారావు చెప్పారు. ఈ మేరకు శనివారం సీతమ్మధార వీజేఎఫ్ కార్యాలయంలోని వినోద వేదికలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే పాస్‌పోర్టుల కోసం 342 మంది సభ్యులు దరఖాస్తు చేసుకున్నారని సంబంధిత జాబితాను పాస్‌పోర్టు అధికారులకు పంపించినట్టు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం 234 మంది, పాన్ కార్డు కోసం 80 మంది దరఖాస్తు చేసుకున్నట్టు వివరించారు. దశల వారీగా పూర్తి చేస్తామని అన్నారు. పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి చిరునామాకు సంబంధించిన ఆధార్, బ్యాంకు ఖాతా, అడ్రస్, ఓటర్ గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి ఉంటే సరిపోతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆర్. నాగరాజు పట్నాయక్, కోశాధికారి పి.ఎస్.మూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై నిర్లక్ష్యం

- రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య చైర్మన్ బి.వి.రామారావు



సింహాచలం(పెందుర్తి) : దక్షిణ భారతదేశంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిని ఆయా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య చైర్మన్ బి.వి.రామారావు ఆరోపించారు. సింహాచలంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

దక్షిణ భారతదేశంలో పరిశ్రమల పరిస్థితిని ప్రధాని నరేంద్రమోదీ దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. సబ్సిడీలు, ప్రోత్సాహకాలు కాకుండా మౌలిక సదుపాయాలు ఉచితంగా కల్పిస్తే లక్షలాది మంది కుటీర పరిశ్రమలు పెట్టి కోట్లాదిమందికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. దక్షిణభారతదేశానికి సంబంధించి తిరుపతిలో సెప్టెంబరు 25న లేని పక్షంలో అక్టోబరు 7న సదస్సు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఏవిధమైన హామీ లేకుండా రూ. 5 లక్షల నుంచి రూ.2 కోట్లు, రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు 15 రోజుల్లో రుణాలు ఇప్పించే అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. చదువుకున్న యువతకు రుణాలు ఇప్పించడమే తమ కర్తవ్యమన్నారు.

మేధావులను స్ఫూర్తిగా తీసుకోండి



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న దామోదరం

జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎస్.దామోదరం

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): మేధావులు, విద్యావంతుల విజయ ప్రస్థానాన్ని తెలుసుకుంటూ విద్యార్థులు చిన్న నాటి నుంచే ఉన్నతమైన స్థితికి ఎదిగేందుకు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎస్.దామోదరం పిలుపునిచ్చారు. జీజెడ్‌ఎస్ సునీల్ కుమార్ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నెహ్రూ యువకేంద్రం ఆవరణలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారు చిన్నతనంలో చాలా శ్రమించి, విజయం సాధించిన వారేనన్నారు. పేదలకు అండగా నిలబడి, వారి చిన్నారులను విద్యావంతులుగా తయారు చేసేందుకు కృషి చేస్తున్న సునీల్‌కుమార్‌ను ఆయన అభినందించారు. కేజీహెచ్ సూపరిం టెండెంట్ అర్జున మాట్లాడుతూ పేదలకు అండగా నిలబడి వారికోసం తమ సమయాన్ని పూర్తి వెచ్చిస్తూ విద్య, వైద్యం వారికి కూడా అందాలనే తపనతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వారికి తన వంతు సహకారాన్ని అందిస్తానా రు. విద్యార్థులకు మౌలిక అవసరాల నిమిత్తం రూ.10 వేలు పాఠశాల ఉపాధ్యాయుడికి అందజేశారు. కార్యక్రమంలో ఏయూ ప్రొఫెసర్ పుల్లారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

అక్టోబర్ 6 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

చింతపల్లి(పాడేరు) : విజయనగరంలో అక్టోబర్ 6 నుంచి 17 వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్టు చింతపల్లి డీఎస్పీ అనిల్ పులిపాటి వెల్లడించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్ఫూర్తి–2 పేరుతో గిరిజన యువకులకు ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన యువకులు ఆయా పోలీస్ స్టేషన్లకు వెళ్లి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎంపికై న యువకులకు శారీరక దారుఢ్యం మెరుగు పరుచుకునేందుకు సెప్టెంబర్‌లో శిక్షణ ఇస్తామని వివరించారు.

బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి

బుచ్చెయ్యపేట (చోడవరం) : ఆలిండియా బ్రాహ్మణ యువజన విభాగం జాతీయ కార్యదర్శిగా మేజర్ వడ్డాదికి చెందిన సుసర్ల ఉదయ్‌కుమార్ ఎన్నికయ్యారు. హరిద్వార్‌లో ఆలిండియా బ్రాహ్మణ సంఘ సమావేశం ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్వహించారు. ఆలిండియా బ్రాహ్మణ సంఘం జాతీయ అధ్యక్షుడు భవర్‌లాల్ శర్మ, జనరల్ సెక్రటరీ ప్రదీప్ జ్యోతి తదితరులు ఉదయ్‌కుమార్‌ను జాతీయ యువజన విభాగం కార్యదర్శిగా, వడ్డాదికి చెందిన సుసర్ల హరి కుమార్‌ను ఈసీ మెంబర్‌గా ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు.

ఆధ్యాత్మిక గురువుకు అపూర్వ స్వాగతం

- విశాఖ వచ్చిన డాక్టర్ సయ్యద్నా ముఫద్దల్ సైఫుద్దీన్
- ఐదు రోజుల పాటు ఆధ్యాత్మిక వేడుకలు


ప్రజలను ఆశీర్వదిస్తున్న ముఫద్దల్ సైఫుద్దీన్


ఎండాడ ముబారక్/ముస్తఫా కాలనీలో బారులు తీరిన బొహ్రా భక్తులు

సాగర్‌నగర్ (విశాఖ–తూర్పు) : ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు, శాంతిదూత, డాక్టర్ సయ్యద్నా ముఫద్దల్ సైఫుద్దీన్ శనివారం విశాఖ నగరానికి విచ్చేశారు. విశాఖ ఎయిర్ పోర్టు నుంచి బుల్లెట్ వాహన సరళీకృత ప్రత్యేక ర్యాలీతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి ఎండాడ వరకు భారీ ర్యాలీ సాగింది. అక్కడ వేలాది మంది భక్తులు సయ్యద్నా ముఫద్దల్ సైఫుదీన్‌ను చూసి భక్తి పారవశ్యానికి లోనయ్యారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు పరవశించిపోయారు. ఈ సందర్భంగా ఎస్.కె.ముస్తఫా జోహార్, ఎం.అబ్బీర్ మద్రాస్‌వాలా, ఎం.జాఫర్ మసాలియా, అఖిల్‌రాజా మాట్లాడుతూ ప్రపంచ పర్యటనలో భాగంగా కొలంబో నుంచి విశాఖ చేరుకున్న ఆయన ఐదు రోజుల పాటు బొహ్రా మత ప్రజల ఎక్కువగా నివసిస్తున్న నగర శివారు ఎండాడ ముస్తఫా/ముబారక్ కాలనీలో ఉంటారని తెలిపారు. ఎండాడ బొహ్రా మతస్తుల మసీదులో ఆధ్యాత్మిక వేడుకలు జరుగుతాయని తెలిపారు. సర్వమత సమానత్వం, సామాజిక సేవా కార్యక్రమాలు, ఇస్లామిక్ సంప్రదాయాలపై ఆయన ప్రసంగిస్తారన్నారు. దావూదీ బొహ్రా మత ప్రజల వివాహాలు, ఇతర శుభకార్యక్రమాలకు హాజరవుతారని, నగర ప్రముఖలతో సమావేశమవుతారని తెలిపారు. ముఖ్యంగా మానవసేవ, దారిద్ర్య నిర్మూలన, ప్రకృతి ఆరాధన, ఆహారభద్రత, మంచితనానికి అవార్డులు, గుర్తింపు తదితర అంశాలు ఆయన పర్యటనలో ఉంటాయని చెప్పారు. దావూదీ బొహ్రా మత ప్రజలు ప్రజాసేవలోను, వ్యాపారం, పారిశ్రామిక రంగం, ఇతర రంగాల్లో ఔత్సాహిక నిపుణులుగా ఉన్నారన్నారు. వారంతా ఇస్లామిక్ సంప్రదాయాలు, సూత్రాలకు నిబద్ధులై ఉంటారన్నారు. వారి వేషధారణ, జీవనశైలి వారి పద్ధతులకు అనుగుణంగా ఉంటూ, సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటారని చెప్పారు.

అందరికీ ఆత్మీయులు సైఫుద్దీన్...

ఆధ్యాత్మిక మత గురువు, సైఫుద్దీన్ ప్రపంచంలోని లక్షలాది దావూదీ బొహ్రామత ప్రజలకు ఆరాధ్య దైవంగా, నాయకుడిగా ప్రముఖ విద్యావేత్తగాను ఆత్మీయుడుగా ఎదిగారు. ప్రతి రోజు వేలాది మంది ఆయన దర్శనానికి వస్తారు. తమ సమస్యలను చెప్పుకుని వాటి పరిష్కారాన్ని కోరుకుంటారు. తమ సిద్ధాంతాలకు అనుగుణంగా డాక్టర్ సైఫుద్దీన్ తమ శిష్యులు, అనుచరులను కలవడానికి ప్రపంచమంతా పర్యటిస్తున్నారు. విశాఖలో ఆయన తన అనుచరులు, శిష్యులతో విస్తృత చర్చలు, జరిపి అవసరమైన సూచనలు సలహాలు చేస్తారు.

క్రీడలతో ఆరోగ్యం


ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ తాతాజీ, వైఎస్సార్ సీపీ 21వ వార్డు అధ్యక్షుడు మాణిక్యాలరావు

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణం) : క్రీడల వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల తాతాజీ పేర్కొన్నారు. మీదిరెల్లివీధి రామకృష్ణ ఫుట్‌బాల్ క్లబ్ (ఎస్ఆర్‌కేఎఫ్‌సీ) ఆధ్వర్యంలో ఇందిరా ప్రియదర్శిని నగరపాలక సంస్థ స్టేడియంలో నిర్వహిస్తున్న పండు, ఎర్రిబాబు, సాయి మెమోరియల్ నాకౌట్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ 21వ వార్డు అధ్యక్షుడు దశమంతుల మాణిక్యాలరావు మాట్లాడుతూ శని, ఆదివారంలలో నిర్వహించే టోర్నమెంట్‌లో నగరానికి చెందిన 22 జట్లు పోటీల్లో తలపడనున్నాయన్నారు. రిఫరీలుగా వి.కృష్ణంరాజు (బాబు), రాజు, మల్లి, శ్రీనివాస్, గంటా శ్రీనివాస్ (పోర్టుట్రస్ట్)లు వ్యవహరించనున్నారు. ప్రారంభోత్సవంలో ఎస్ఆర్‌కేఎఫ్‌సీ కార్యదర్శి చిన్నారావు, కోన శ్రీనివాసరావు (దాసరి), ఎస్ఆర్‌కేఎఫ్‌సీ కోశాధికారి కె.శ్యామ్, ఆర్గనైజర్ ధనాల కుమార్, డి.స్వామి, పి.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్ విజేత డీహెచ్‌క్యూ–6 టీమ్



ప్రతిభ చూపిన విజేతలు

విశాఖ స్పోర్ట్స్: తూర్పు ప్రాంత క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్‌లో డీహెచ్‌క్యూ–6 జట్టు టీమ్ చాంపియన్‌షిప్ సాధించగా వ్యక్తిగత విభాగంలో చెన్నయ్‌కు చెందిన మోనుకుమార్ విజేతగా నిలిచాడు. భారత తీర రక్ష దళ ఏపీ ప్రధానకేంద్రం విశాఖ ఆధ్వర్యంలో జరిగిన 12 కిలోమీటర్ల క్రాస్ కంట్రీలో ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరికి చెందిన ఎస్టాబ్లిష్‌మెంట్స్ తలపడ్డాయి. పోటీల ముగింపు కార్యక్రమంలో కోస్ట్‌గార్డ్ నౌక సముద్ర పెహ్రిద్దార్ కమాండింగ్ ఆఫీసర్ పికె మిశ్రా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం


దోమలపై దండయాత్ర అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మలేరియా సిబ్బంది

పెదవాల్తేరు (విశాఖ తూర్పు): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవని మలేరియా సబ్ యూనిట్ అధికారి సీహెచ్ ప్రభాకర్ అన్నారు. రెల్లివీధిలో దోమలపై దండయాత్ర అవగాహన ర్యాలీని శనివారం జిల్లా మలేరియా విభాగం, జీవీఎంసీ మలేరియా సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మలేరియా నివారణకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ దోమకాటు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, చికెన్‌గన్యా, డెంగ్యూ జ్వర లక్షణాలను వివరించారు. వారానికి పైబడి ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉంటే దోమల వృద్ధి చెందుతాయన్నారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీవీఎంసీ మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

సేవలతో ప్రతిభకు గుర్తింపు


నియామక పత్రాన్ని అందజేస్తున్న సుందరం, నాయకులు

కంచరపాలెం (విశాఖ ఉత్తరం): సేవలతోనే ప్రతిభకు గుర్తింపు వస్తుందని రాష్ట్ర ప్రైవేటు స్కూల్స్ స్టేట్ కౌన్సిల్ అధ్యక్షుడు సుందరం అన్నారు. కంచరపాలెం శ్రీనివాసరావునగర్ సెట్ విద్యానికేతన్‌లో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రైవేటు స్కూల్స్ స్టేట్ కౌన్సిల్ కో–ఆర్డినేటర్‌గా ఎస్.సూర్యనారాయణ ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. ప్రైవేటు, ట్యుటోరియల్ పాఠశాలల మనుగడకు ఆయన కృషి వర్ణణాతీతమన్నారు. సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ట్యుటోరియల్ పాఠశాలలే కాకుండా ప్రైవేటు పాఠశాలల గుర్తింపుకు దరఖాస్తుకు చేసుకోవాలని సూచించారు. అనంతరం సూర్యనారాయణకు నియామక పత్రం అందించి ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ సి.హెచ్.రాము జి.వి.రావు, సుందరం, శంకరరావు పాల్గొన్నారు.

ఒక్క ఫొటోలో వేల భావాలు

- జీసీసీ చైర్మన్ రవిప్రకాష్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రవిప్రకాష్


ప్రదర్శనను తిలకిస్తున్న రవిప్రకాష్ తదితరులు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): ఒక్క ఫొటోలో వేల భావాలు ప్రస్ఫుటమవుతాయని జీసీసీ చైర్మన్ రవిప్రకాష్ అన్నారు. బీచ్‌రోడ్డులోని హవా మహల్‌లో విశాఖ కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి ఎగ్జిబిషన్‌లో ఉంచిన ఫొటోలు అంతర్జాతీయ స్థాయి ఫొటోలకు దీటుగా ఉన్నాయని కితాబిచ్చారు. అద్భుతమైన విశాఖ నగరాన్ని అన్ని కోణాల్లో ఫొటోలను తీసి ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు మహంతి మాట్లాడుతూ ప్రపంచంలో వివిధ దేశాల్లో పర్యటించి తీసిన ఫొటోలను ఈ ప్రదర్శనలో ఉంచామన్నారు. ఎగ్జిబిషన్‌లో సుమారు 200 ఫొటోలు ప్రదర్శించినట్టు చెప్పారు. ఆదివారం సాయంత్రం వరకు సందర్శన కోసం ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందన్నారు.

‘కన్యాశుల్కం’ పాత్రలు అజరామరం


ప్రసంగిస్తున్న వీసీ నాగేశ్వరరావు

ఏయూక్యాంపస్ (విశాఖ తూర్పు): కన్యాశుల్కం నాటకంలో గురజాడ సృష్టించిన పాత్రలు అజరామరమని, ఇప్పటి సమాజంలో మనకు అనేక ఆయా సందర్భాల్లో తారసపడుతుంటాయని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో మెజాయిక్ సాహితీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్న గురజాడ 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కన్యాశుల్కం 125వ జాతీయ సదస్సును ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించడం శుభ పరిణామమన్నారు. సామాజిక స్పృహతో, భవిష్యత్తును దర్శించి గురజాడ ఈ నాటకాన్ని రచించారన్నారు. ఇటువంటి ఉత్సవాలు నిర్వహించడం తెలుగు జాతికే గౌరవమన్నారు. నేడు సమాజంలో మహిళల జనాభా తగ్గిపోవడంతో కన్యాశుల్కం పునరావృతమవుతుందనే సందేహం వ్యక్తమవుతోందన్నారు. సభాధ్యక్షుడు, రచయిత, అనువాదకుడు ఎల్.ఆర్ స్వామి మాట్లాడుతూ గురజాడ సృష్టించిన మాటలు, పాత్రలు నాటి సమాజాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. తెలుగు సంస్కృతిలో కన్యాశుల్కం ఒక భాగమన్నారు. ఆంధ్రజ్యోతి సంపాదకుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గురజాడ కొత్త సంవిధానంలో నాటకాన్ని రచించారన్నారు. విమర్శకుడు కడియాల రామ్మోహన్ మాట్లాడుతూ చెడును అంతమెందించేది కవేనన్నారు. మానవత్వమంతా కన్యాశుల్కంలో ఉందని శ్రీశ్రీ అభిప్రాయ పడ్డారని గుర్తుచేశారు. జీసీసీ ఎండీ ఆకెళ్ల రవిప్రకాష్ మాట్లాడుతూ గురజాడ వాడిన వ్యావహారిక భాష తరువాత కాలంలో వాడుక భాషగా మారిందన్నారు. రచయిత్రి చాగంటి తులసి, సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత సలీం, పూసర్ల జగన్నాథ్, రామతీర్థ, జగద్ధాత్రి, సాహితీ అభిమానులు, కవులు, రచయితలు, గురజాడ అభిమానులు పాల్గొన్నారు.

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy, Visakapatnam

జనరల్ స్టడీస్

ఎకానమీ

ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝూ

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హాక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble



BANK POs, Clerks & Groups

8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి మ్యాథమెటిక్స్ ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్–1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

పేపర్-2:

7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు–ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నానా్న చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలుపెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్టన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo	b	o	o	t	i	e	s	i	g
bridge	b	a	h	u	v	a	q	n	o
forest	a	h	i	p	p	o	m	e	e
finger	s	t	e	k	c	i	r	c	l
dragon	m	e	f	i	n	g	e	r	c
bicycle	d	r	a	g	o	n	w	v	y
cricket	i	b	r	i	d	g	e	l	c
booties	z	m	d	s	a	n	w	s	i
	l	p	f	o	r	e	s	t	b




దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.



అమెరికాలో సరస్సులో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



విశాఖలో వినాయకుడు

శివపుత్రుడి చిత్ర రూపాలు

శివ పుత్రుడు వేవేల రూపాల్లో విశాఖ నగరాన కొలువుదీరాడు. బీచ్‌రోడ్డులో మార్నింగ్ వాక్‌కు వచ్చిన గణపయ్య బైక్ రేసుకూ సై అన్నాడు. ఒక చోట విల్లును ఎక్కు పెట్టిన బాహుబలిగా దేవసేనతో కొలువుదీరితే మరోమంటపంలో ధ్రువగా దర్శన మిచ్చాడు. రూపమేదైనా, వస్తువు విభిన్నమైనా భక్తి ప్రధానం అంటూ కొబ్బరికాయల తో, బిస్కెట్‌ప్యాకెట్లతో, లడ్డూలతో, అద్దాలతో, పసుపుతో రూపొందించినా చక్కగా పూజలు స్వీకరించాడు. అందరి మదిలో కొలువుదీరాడు. వామనావతారంలో, సహోదరుడు కుమారస్వామిగానూ దర్శనమిచ్చారు.


- సాక్షి నెట్‌వర్క్



డీఆర్‌ఎం కార్యాలయం వెనుక కృష్ణుడిగా..



పెదజాలారిపేటలో ధ్రువ గెటప్‌లో..



కలెక్టరేట్ వద్ద బాహుబలిగా...



పాత పోస్టాఫీసు : చిలకపేటలో కపైల్ బాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మార్నింగ్ వాక్ చేస్తున్న గణనాథుడు



సీతమ్మధార ఆర్ అండ్ బీ క్వార్టర్స్‌లో 17అడుగుల వినాయకుడు



మల్కాపురం: ఏకేసీ కాలనీలో యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో 750 బిస్కెట్ ప్యాకెట్లతో తీర్చిదిద్దిన ఏడడుగుల వినాయకుడు



సింహాచలం : శిడగం వీధిలో శ్రీనివాస యూత్‌ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వామనావతారియై..



గజేంద్రుడిపై ధనుర్ధారియై.. ఎంవీపీకాలనీలో ప్రతిష్టించిన ప్రతిమ



డాబాగార్డెన్స్ : దిబ్బలపాలెంలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అద్దాలు, రాళ్ల తో రూపొందించిన అయ్యప్ప గణపతి.



జాలారిపేటలో కుమారస్వామిగా గణేశుడు



గోపాలపట్నం : కొత్తపాలెంలో సంపత్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో బుద్ధుడిగా దర్శనమిచ్చిన గణపతి



తృణ గణపతి : సీఎంఆర్ వద్ద గరికతో చేసిన గణనాథుడు



గాజువాక : సీఎంఆర్ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన నారికేళ గణపతి

బాలగణపతిగా సంపత్ వినాయకుడు



మహాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశీలమెట్టలోని సంపత్ వినాయకుడు బాల గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు.

- ద్వారకానగర్ (విశాఖ దక్షిణం)



జాలారిపేటలో సైకిల్‌పై గణనాథుడు



ప్రస్తుతం దేశవ్యాప్తంగా మనిషికి ప్రాణం ఉన్నా లేకపోయినా.. ముఖ్యంగా ఉండాల్సింది.. ఆధార్!! . మొన్నామధ్య హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం ఆధార్ లేనిదే... మరణ ధ్రువీకరణ పత్రం ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఇంతలా మనకు తెలియకుండానే మనతో పెనవేసుకుపోయిన ఆధార్ కార్డుపై అనేక కేసులు దేశవ్యాప్తంగా ఫైలయ్యాయి. దీనిలో ఇచ్చే అనేక విషయాలు మన వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తాయని ముఖ్యంగా మన వ్యక్తిగత స్వేచ్ఛ జీవించే హక్కు అయిన ఆర్టికల్ 21ను ఈ విధానం తోసిపుచ్చుతుందని సామాజిక ఉద్యమకారులు ఎప్పటి నుంచో మొత్తుకుంటున్నారు. అయినా కూడా ప్రభుత్వం పట్టించుకోలేదు. దీనిపై పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. దీనిని పరిశీలించిన సుప్రీం వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనంటూ తీర్పు చెప్పింది. వ్యక్తిగత గోప్యత కూడా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(జీవించే హక్కు) కిందకు వస్తుందని చెప్పింది. ఈ నేపథ్యంలో సుప్రీం తీర్పుపై నగరవాసుల మనోగతమే ఈ కథనం..

అమెరికా నిఘా సంస్థ చేతిలో ఆధార్ డేటాబేస్!

వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు అంటూ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పును వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో అనేక కేంద్ర పథకాలకు ఆధార్‌ను తప్పనిసరి చేయడంపై సందిగ్ధత నెలకొంది. అయితే ఆధార్ డేటా సురక్షితమేనని ప్రభుత్వం చెప్పుకుంటూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఆధార్ డేటాబేస్‌ను అమెరికా నిఘా సంస్థ తెలుసుకునే అవకాశం ఉందని వికీలీక్స్ తాజాగా సంచలన ప్రకటన చేసింది. దీంతో అందరూ అనుమానపడుతున్నట్టే మన వ్యక్తిగత వివరాలకు భద్రత లేకుండా పోయింది.

సాక్షి విశాఖ సిటీ Weekend SUNDAY 27 August 2017 10-11 LifeStyle

మీ వ్యక్తిగతం మీ సొంతం

- రైట్ టు ప్రైవసీపై సుప్రీం చారిత్రక తీర్పు
- హర్షించిన నగరవాసులు

ప్రభుత్వ వ్యవహారంతో ప్రైవేటు కూడా..

ప్రభుత్వం అన్నింటికీ ఆధార్ తప్పనిసరి చెయ్యడంతో.. ప్రైవేటు కంపెనీలు సైతం.. ఇదే వ్యవహార శైలిని అనుసరిస్తున్నాయి. సిమ్ కార్డులకు ఆధార్ తప్పనిసరి చేసేశాయి. కొన్ని ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు సైతం ఆధార్ కార్డు నంబర్ జారీ చెయ్యకుంటే రుణాలు మంజూరు చెయ్యడం లేదు. ప్రైవేటు స్కూల్స్ సైతం ఆధార్ కార్డు నంబర్‌ను జారీ చెయ్యాలని కోరుతున్నాయి. మరికొన్ని చోట్ల చిన్న వస్తువు కొంటున్నా ఆధార్ నంబర్ అడుగుతున్నారంటే.. వ్యక్తిగత భద్రతకు ఎలా తిలోదకాలిస్తున్నారో అర్థమవుతోంది. ఆధార్ సమాచారం కొన్ని ప్రైవేట్ సంస్థల చేతికి వెళ్లడం, వాణిజ్య అవసరాలకు ఆ సమాచారాన్ని అవి వాడుకునే అవకాశం ఉండటం పెద్ద ఎత్తున విమర్శలకు తావిచ్చింది.



ఆధారం.. అవసరమా..?

దేశంలో ఎక్కడైనా గుర్తింపు కార్డు అంటే రేషన్ కార్డు లేదంటే.. ఓటరు కార్డు. ఆ తర్వాత.. ఇన్‌కంట్యాక్స్ జారీ చేసిన పాన్ కార్డు మాత్రమే గుర్తింపు కార్డులుగా ఉండేవి. ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. ప్రభుత్వాలు జారీ చేసిన ఈకార్డులన్నీ.. గుర్తింపు కార్డులకు పనికిరావన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కేవలం ఆధార్ కార్డు ఉంటే చాలనే నిర్ణయానికి వచ్చే పరిస్థితి ఏర్పడింది. ప్రతి అవసరానికి ఆధార్ తప్పనిసరి చెయ్యడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితి ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే అంశంగా మారింది. వ్యక్తిగత సమాచారం చేతులు మారే ప్రమాదం ఏర్పడింది. ఇవే ఈ అనుసంధానానికి ప్రధాన అభ్యంతరాలుగా మారాయి. కొన్ని వర్గాల్లో దీనిపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైంది. ఆధార్ అమలు తీరుని ప్రశ్నిస్తూ.. న్యాయస్థానాన్ని ఆశ్రయించడం.. ఇది రైట్ టూ ప్రైవసీకి భంగం కల్గించడమేనని సుప్రీం తీర్పునివ్వడం చకచకా జరిగిపోయాయి.



వ్యక్తిగత గోప్యత లేకపోతే.. వ్యక్తుల గౌరవం, సమానత్వం, స్వేచ్ఛ వంటివి హరించుకుపోతాయి - సుప్రీంకోర్టు

సాయికృష్ణ.. లోన్ పై ఫోన్ కొనేందుకు సెల్‌ఫోన్ దుకాణానికి వెళ్లాడు. గతంలో మాదిరిగానే ఐడీ ప్రూఫ్,బ్యాంక్ ప్రూఫ్ కింద ఓటర్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌పుస్తకం జిరాక్స్ కాపీలతో పాటు చెల్లని చెక్కు అందించాడు. ఇవన్నీ చూసిన దుకాణదారుడు ఆధార్ కార్డ్ కావాలన్నాడు. లేదని చెప్పడంతో ఫోన్ ఈఎంఐ కింద ఇవ్వమన్నారు. ఇవన్నీ ప్రభుత్వం జారీ చేసినవే కదా.. అవెందుకు చెల్లవని దుకాణదారులతో సాయికృష్ణ వాగ్వాదానికి దిగాడు..

రామ్ ప్రసాద్.. సిమ్ కార్డు కొనేందుకు రోడ్డు పక్కన టెంట్ వేసిన దగ్గర తన ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చి ఓ కంపెనీ సిమ్ కార్డు తీసుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత.. రామ్‌ప్రసాద్.. తన తండ్రి కోసం అదే కంపెనీకి చెందిన మరో సిమ్ కొనేందుకు వెళ్తే.. ఇప్పటికే.. మీరు ఆధార్ సమర్పించి ఇదే కంపెనీకి చెందిన 4 సిమ్‌కార్డులు తీసుకున్నారని చెప్పడంతో అవాక్కయ్యాడు. తాను ఒకే ఒక్కసారి సిమ్ తీసుకున్నానని డేట్‌తో సహా చెబితే.. ఆ తర్వాత మరో 3 సిమ్‌లు ఇదే ఆధార్ కార్డుతో తీసుకున్నారని చెప్పడంతో విస్తుపోయాడు.

ఇది సాయికృష్ణ, రామ్ ప్రసాద్ సమస్య కాదు. నగరంలో కాదు దేశవ్యాప్తంగా సామాన్యుడికి ప్రతి రోజూ ఇలాంటి సంఘటనలు ఎదురవుతున్నాయి. అన్ని సంక్షేమ పథకాలకూ ఆధార్ అనుసంధానం చేసిన ప్రభుత్వాలు.. ఆ సమాచారానికి మాత్రం భద్రత కల్పించడంలేదనేది చాలా సార్లు జరిగిన ఘటనలు సజీవ సాక్ష్యాలుగానే చెబుతున్నాయి. - **విశాఖసిటీ**

ఆధునిక యుగంలో అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక అమలు చెయ్యడం మంచి జరిగే అంశమైనా.. ఆ ప్రణాళికలో ఎలాంటి లోపాలు లేకుండా చూడటమూ అంతే ముఖ్యం. ఈ విషయాల్ని గమనించలేని ప్రభుత్వం.. వ్యక్తిగత గోప్యత అంశంపై అత్యున్నత ధర్మాసనంతో మొట్టికాయలు తినింది. రైట్ టూ ప్రైవసీ అనేది రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కేననీ.. వ్యక్తుల గౌరవ ప్రద జీవితానికి ఈ హక్కు తప్పనిసరని తేల్చి చెప్పింది. వ్యక్తిగత గోప్యత లేకపోతే.. వ్యక్తుల గౌరవం, సమానత్వం, స్వేచ్ఛ వంటివి హరించుకుపోతాయని సుప్రీం స్పష్టం చేసింది. సుప్రీం తీర్పుతో అందరి దృష్టి ఆధార్ కార్డుపై పడింది.

అసలు సమస్య ఇక్కడే..

చాలా రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను తప్పనిసరి చేస్తున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధన విధించాయి. దీంతో పాన్ కార్డు, రేషన్ కార్డు, వంటగ్యాస్ సబ్సిడీ, ఉపాధిహామీ పథకం, ఉపకార వేతనాలు, పింఛను, వాహన రిజిస్ట్రేషన్.. ఇలా ఏది తీసుకోవాలన్నా.. ఆధార్ నంబర్‌ను జతపరచాల్సిందే. కేవలం లబ్ధిదారులు కాకుండా.. అక్రమంగా ఈ పథకాల్ని కొందరు స్వార్థపరుల చేతికి అందుతున్నాయనేది ప్రభుత్వాల వాదన. దీని వల్ల కొంత లాభం ఉన్నప్పటికీ.. ప్రభుత్వాలు ఈ వివరాలు భద్రపరిచే అంశంలో మాత్రం విఫలమయ్యాయనే చెప్పొచ్చు. ఆధార్ సమాచారానికి భద్రత కల్పించేందుకు తీసుకోవాల్సిన పటిష్టచర్యలు శూన్యమనే చెప్పొచ్చు.

ఆధార్ సహా, పాన్, రేషన్.. ఇలా కావాల్సిన కార్డుల జిరాక్స్ కాపీలను సదరు ప్రభుత్వ కార్యాలయాల్లో అందించిన తర్వాత.. ఆప్రక్రియ పూర్తి కాగానే.. ఈ జిరాక్స్ కాపీలను భద్రపరచడం లేదు. పాతకాగితాలకు అమ్ముకోవడం.. ఇలా వ్యవహరిస్తుండటం వల్ల.. వ్యక్తుల వివరాల గోప్యతకు భంగం కలుగుతోంది.



సర్వోన్నత న్యాయస్థానం సరైన తీర్పునిచ్చింది



వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కని దేశ సర్వోత్తమ న్యాయస్థానం తీర్పు ఇవ్వడం ఒక విధంగా సరైన నిర్ణయమే. టెక్నాలజీ అతి వేగంగా విస్తరిస్తున్న ఈరోజుల్లో ఎవరికి ఏ సమాచారం ఇవ్వాలన్నా భయం వేస్తుంది. మనమిచ్చే సమాచారానికి సరైన రక్షణ ఉండదనే అనుమానం ప్రతి ఒక్కరిలోనూ కలుగుతోంది. కానీ ఈతీర్పును ప్రజలు ఒక కోణంలో చూడకూడదు. ప్రజలకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఆధార్ కార్డుతో జత పరచాలని ప్రభుత్వం అనుకోకూడదు. మన రక్షణ వ్యవస్థకు ముఖ్యంగా టెర్రరిజం వంటి సునిశిత అంశాలను కట్టడి వేయడంలో, పన్ను ఎగవేతను నియంత్రించడంలో ఆధార్ వంటి గుర్తింపు కార్డు ఎంత అనువైందో మనం గ్రహించాలి. వ్యక్తిగత స్వేచ్ఛను, సమాచార భద్రతను కాపాడుతూ ప్రజల వద్ద నుంచి సేకరించిన సమాచారం పటిష్టపరచడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా గుర్తెరగాలి.

–డా. కెఎస్ఆర్ మూర్తి, ఏపీ ఫెడరేషన్‌ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్

వ్యక్తి భద్రత పెరుగుతుంది

సుప్రీం ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చిన తీర్పు ఇది. దీనిలో అనేక అంశాలు మిళితమై ఉన్నాయి. లోతుగా దీనిని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. వ్యక్తి భద్రత పెరుగుతుంది. వ్యక్తికి సంబంధించిన అన్ని వ్యవహారాలు దీని పరిధిలోనికి వస్తాయి. మనం చేసే నిర్ణయాలు సమాజ సామర్థ్యాలకు అనుగుణంగా ఉండాలి. జాతీయ భద్రత, వ్యక్తి భద్రత రెండు ప్రధానమే. వ్యక్తి స్వేచ్ఛకు అవసరమైన అన్ని హక్కులు దీనిలో మనకు దర్శనమిస్తాయి. చారిత్రాత్మకమైన తీర్పుగా ఇది నిలుస్తుంది. వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కుగా భావించడం సామాన్యుడి చేతికి బ్రహ్మాస్త్రం వంటిదే.

–ఆచార్య డి.సూర్యప్రకాశరావు,
అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్





వ్యక్తి భద్రత, గోప్యత ఉండాలి..

వ్యక్తికి సంబంధించిన సమాచారంలో గోప్యత ఉండాలి. వ్యక్తికి ప్రమాదం జరగకుండా జాగ్రత్త వహించాలి. దేశ ప్రజల సమాచారం ప్రభుత్వం వద్ద ఉండటం మంచిదే. అదే సమయంలో ఈ సమాచారం ఇతరుల చేతికి చేరితే వ్యక్తి భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆహ్వానించతగినదే. అధికారిక సమాచారంలో గోప్యత పాటించాలని ఇప్పటికే ఉంది. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమాజంలో ప్రజల వ్యక్తిగత సమాచారానికి సైతం తగిన భద్రత కల్పించాలి. దీనికి అవసరమైన వ్యవస్థను ముందుగా అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో సార్వభౌమాధికారనికే ముప్పువాటిల్లే ప్రమాదం ఉంది. రాజకీయ, వ్యక్తిగత లబ్ధికోసం పౌరుల సమాచారం దుర్వినియోగం చేయడం తగదు. ఇటువంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని తగిన విధంగా పనిచేసే వ్యవస్థను తీర్చిదిద్దాలి. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజలకు బలాన్ని ఇస్తుంది.



– ఆచార్య వై.సత్యనారాయణ,
అంబేద్కర్ న్యాయ కళాశాల,
ఏయూ

పరిమితులకు లోబడి ఉంచాలి

కొన్ని నిర్దిష్ట నియమావళితో కూడిన గోప్యత ఉంచాలి. వ్యక్తికి సంబంధించినది, సమాజానికి సంబంధించిన అనే అంశాలు ఉంటాయి. ప్రత్యేక సందర్భాలలో వ్యక్తిగత సమాచారాన్ని సైతం పరిశీలించాల్సిన అవసరం ఏర్పడుతోంది. సమాజంలో, ప్రభుత్వ రంగంలో ఉండే వ్యక్తులకు సంబంధించిన అంశాలు పూర్తిగా పారదర్శకంగా సాగాలి. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు సంబంధించిన సమాచారం ఆర్‌టీఐలో సైతం అడగడం జరుగుతోంది. ఇటువంటి సమయంలో వ్యక్తిగత సమాచారంపై ఒక నిర్దిష్టంగా నిర్వచనం ఇవ్వాలి. నేడు అనేక ప్రభుత్వ పథకాల అమలులో వ్యక్తి సమాచారం అవసరం అవుతోంది. ముందుగా వ్యక్తిగత సమాచారం అటే ఏమిటి అనేది నిర్వచించుకుని, వ్యక్తి భద్రతకు భంగం కలగకుండా కొన్ని పరిమితులు విధించాలి. తదనుగుణంగా సమాచారాన్ని వినియోగించాలి. సమాజంలో అనేక హక్కులు దుర్వినియోగమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.



– ఆచార్య పి.విశ్వనాథం,
వాణిజ్య నిర్వహణ విభాగం, ఏయూ

- ఏయూక్యాంపస్ (విశాఖతూర్పు)

జిల్లాలో ఆధార్ మంజూరు 99 %

ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం 71 %



జిల్లాలో చాలా వరకు అనుసంధానం

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ అనుసంధానించే ప్రక్రియలో తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 98 శాతం మందికి ఆధార్ కార్డులు జారీ చేశారు. ఇక జిల్లా విషయానికి వస్తే. 99.1 శాతం మంది ఆధార్ కార్డులు మంజూరు చేసినట్లు యూఐడీఏఐ తెలిపింది. విశాఖ రూరల్‌లో 2,24,789 మంది, అర్బన్‌లో 9,80,526 మంది ఆధార్ కార్డు పొందగా.. జిల్లాలో మొత్తం 44,16,304 మందికి ఆధార్ కార్డులు మంజూరయ్యాయి. ఇందులో ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం 71 శాతం మంది చేసుకున్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో ఆధార్ అనుసంధానం 42.64 శాతం మంది, పాన్ కార్డుతో 48 శాతం మంది పింఛను, రేషన్ కార్డులతో 100 శాతం మంది ఆధార్ అనుసంధానం చేసుకున్నారు.

అమెరికా నిఘా వర్గాల్లో మన ఆధార్ వివరాలు... ఆందోళన రేపుతున్న వికీలీక్స్

